తెలుగులో వెలువడుతున్న ఏకైక హాస్య మాస పత్రిక


# హాస్యానందం

సంపూర్ణ హాస్య మాస పత్రిక

డిశంబర్ -2023

వెల: ₹20





# KNR PROPERTIES

BUY / SELL / LEASE



Ramakrishna Reddy

**Address:** 890, Hitech City, Hyderabad- 500 081, Telangana
email: knrproperties54@gmail.com



హైదరాబాద్ హైటెక్ సిటీ ప్రాంతంలో...

- హోటల్స్
- హాస్టల్ బిల్డింగ్స్
- కమర్షియల్ బిల్డింగ్స్
- ఆఫీస్ స్పేస్
- ఇండిపెండెంట్ హౌసెస్
- విల్లాస్
- అపార్ట్‌మెంట్ ఫ్లాట్స్
- ప్లాట్స్ & ల్యాండ్స్

**Bank Loan Available**

అమ్మాలన్నా, కొనాలన్నా,
అద్దెకివ్వాలన్నా, అద్దె కావాలన్నా
సంప్రదించండి- **80000 45500**

తెలుగులో వెలువడుతున్న ఏకైక హాస్యమాస పత్రిక

# హాస్యానందం

## డిశంబర్-2023

**21వ సంవత్సరం**

**234 వ సంచిక**


జీ'వనం'లో నవ్వు
నవ వసంతం


*Publisher& Editor-*
*Ramu. P*

*Full Pillar* :
Bnim

*Cartoon Feature Editor*:
Bachi

*D.T.P:*
P. Ramalakshmi, 9440304993

*Digital Media Director:*
Surya

*Well Wishers:*
Dr.K.V.Ramanachary, *(I.A.S.Retd)*
Tanikella Bharani
Dr.Sudarsan
K.V.V.Satyanarayana
Dr.V.V.Rama Kumar
Gudibandi Venkata Reddy

*Prize Sponsers*
K.V.V.Satyanarayana,
*Cartonist* JSR
K.Sundaresayya &
Satyavathi
Md.Raj Mohammed
G.Venkat Reddy
P. Srikanth
Padma Das
NCCF

*Creative Team*
Dr. K.Ramakrishna
Kandlakunta SarathChandra
Vadlamannati Gangadhar
Gandhi
GopalKrishna
Sangram
Krishna
Bomman
Venkat
Dayakar


**సంవత్సర చందా-రూ.300/-**
(పోస్టల్ చార్జీలతో)

**2 సంవత్సరాల చందా-రూ.500/-**
(పోస్టల్ చార్జీలతో)

**జీవిత చందా- రూ.5000/-లు**




ముఖచిత్రం: శ్రీలీల
కార్టూన్: లేపాక్షి


Editorial Office:
**HASYANANDAM**
# 8-215/4, Near Ramalayam,
**Po:YERRABALEM-522 503**
Mangalagiri Mandal, Guntur dist.
*Ph* : **9849630637**

email:
**hasyanandam.mag@gmail.com**
web:
**www. hasyanandam.com**

**Hyderabad & Secunderabad Distributor:**
M.Panduranga,
Risingsun News Agency
Abids, Hyderabad.
Cell. 9666680857.



గమనిక:
ఈ పత్రికలో ప్రచురింపబడే వ్యంగ్య, హాస్య రచనలు, కార్టూన్లు కేవలం హాస్యం కోసం ప్రచురించినవి మాత్రమే. ఏ వ్యక్తిని గాని, సంస్థని గాని కించపరచాలన్నది మా అభిమతం కాదు. ఈ పత్రికలో ప్రచురించిన రచనలన్నీ ఆయా రచయితల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే.


Smile in Every Page...Satisfaction in Every Smile

# ఎక్కడెక్కడ ఏమేమున్నాయి?...


**కథలు**

| | | |
|---|---|---|
| పొరని పాచిక | -గంగాధర్ వడ్లమన్నాటి | -18 |
| సరదా తీరింది | -'అభిమన్యు' | -21 |
| వంటింటి వాద్యాలు | -మాధవి బైటారు | -28 |
| అప్పులోబి! | -దినవహి సత్యవతి | -32 |
| గురివింద గింజ | -డా. కొండపల్లి రామారావు | -36 |
| హ్హా..హ్హా... ఇలానూ పెళ్ళి చేయొచ్చు! | -ప్రతాప వెంకట సుబ్బారాయుడు | -42 |

**శీర్షికలు**


| | | |
|---|---|---|
| ఈనెల ప్రోత్సాహక బహుమతులు | | -8 |
| తెలుగా మజాకా?! | -డాక్టర్ కప్పగంతు రామకృష్ణ | -12 |
| నవ్వులాట | -గాంధీ మనోహర్ | -14 |
| ముళ్ళపూడి రమణీయ కథలు | -ముళ్ళపూడి వెంకటరమణ | -38 |
| స్మైల్ స్టార్స్ | -ఏవీఎమ్ | -26 |
| తర్కారావు కథలు | -గంగాధర్ వడ్లమన్నాటి | -35 |
| పదానందం | -పోపూరి విశ్వనాథ్ | -50 |

**స్పెషల్స్**

| | | |
|---|---|---|
| మోడ్రన్ మేరేజేస్ | -గోపాలకృష్ణ | -9 |
| దోపిడి | -దయాకర్ | -16 |
| పుస్తక సమీక్ష | | -24 |
| వనభోజనాలు | | -34 |

**సీరియల్**

| | | |
|---|---|---|
| ఇందు చందు-నవ్వులవిందు | -కండ్లకుంట శరత్‌చంద్ర | -46 |















**కార్టూన్ శీర్షికలు**


| | | |
|---|---|---|
| అబ్బాయి పెళ్ళి | -జయదేవ్ | -13 |
| డబుల్ ధమాకా | -లేపాక్షి | -15 |
| నవ్వుకొమ్మచ్చి | -సరసి | -20 |
| కోర్టూన్లు | -బాచి | -23 |
| నవ్వే ఆనందం | -గోపాలకృష్ణ | -30 |
| భలే బాస్ | -బొమ్మన్ | -31 |
| ఈ నెల దినం | -రామ్‌శేషు | -40 |
| క.కా.క.క | -బాచి | -49 |


**ఈ సంచికలో కార్టూనిస్ట్‌లు**

- జయదేవ్
- సరసి
- రామకృష్ణ
- ఏవీఎమ్
- లేపాక్షి
- గాంధీ
- గోపాలకృష్ణ
- బాచి
- బొమ్మన్
- దయాకర్
- నాగిశెట్టి
- రామ్‌శేషు
- శర్మ
- బీవీఎస్
- వాడ్రేవు
- తోపల్లి ఆనంద్
- గుత్తుల శ్రీనివాసరావు
- చక్రవర్తి
- ప్రసాద్ కాజ
- దొరశ్రీ
- సాల్ట్& సాంబర్
- డేవిడ్
- టి.ఆర్.బాబు
- పద్మ
- సునీల్
- సౌమ్య
- గీతాగాయత్రి
- టి.భాస్కర్
- కాశ్యప్
- శేఖర్‌బాబు

## హాయ్...హాసానందంగా...

**హాస్యానందం అభిమానులకు... ఆప్తులకు... హాస్యప్రియులకు సన్నిహితులకు హాస్యాభివందనాలు!**

**ఆ**నందానికి అర్థం మారిపోతున్నదా?... మార్చేస్తున్నామా?...

ఇప్పటికే చాలా విషయాల్లో 'అప్పట్లో' ఇలా ఉండేది... అలా చేసేవాళ్ళం అనే మాటలు వింటున్నాం! చాలా విషయాలు కాలగర్భంలో కలిసిపోతున్నాయి... అలానే ఆనందంగా గడిపే క్షణాలు కూడా! ఒకప్పుడు అంటే కొన్నాళ్ళక్రితం వరకు 'పెళ్ళి' కార్యక్రమంలో అందరూ కలిసి ఆనందంగా కబుర్లు, ముచ్చట్లతో కాలక్షేపం చేసేవారు. మరి ఇప్పుడు... వెళ్ళామా... గిఫ్ట్ ఇచ్చామా (కిలోమీటర్ క్యూలో నిలబడి)... తిన్నామా... వచ్చామా... అనే తీరుగా మారిపోయింది. 'మేము రాలేము గానీ లైవ్ లింక్ పెట్టండి' అనే టెక్నాలజీశూరులు కోకొల్లలు తయారయ్యారు. పోనీ ఆ 'లింక్'నైనా సాంతం చూస్తారా అంటే అదీ లేదు! బాధాకరమైన విషయం ఏమిటంటే 'ఈ తరం'వారికి చెప్పవలసిన 'పెద్ద'లే ఇలా ప్రవర్తించడం! గత తరానికి రాబోయే తరానికి వారధిలా ఉండాల్సిన పెద్దలే అంటీముట్టనట్లు ఉంటే, ముందు తరానికి 'ఇవి' ఎవరు చెప్తారు?

పోనీ ఆ 'పెళ్ళి' తంతు ఆనందంగా జరుపుతున్నారా అంటే అదీ లేదు! 'ఆల్బమ్' కోసం జరుపుతున్న తంతైపోయింది ఈ రోజుల్లో 'పెళ్ళి'. పురోహితుల కంటే ఫొటోగ్రాఫర్ల ఆధిపత్యమే ఎక్కువగా కనిపిస్తుంది వేదికల మీద.

ఇక అందరి చేతులలో 'సె(హె)ల్ ఫోన్లు! వచ్చిందెందుకు? చేస్తుందేమిటి? అంత మంది జనంలో కూడా మనం 'కుచించుకు'పోయి ఫోన్‌తోనే కాలక్షేపం చేయడం ఎంత వరకు సమంజసం?... మీరే ఆలోచించండి?! అందరితో పాటు మేమూ అనే పలాయనవాద సిద్ధాంతం రాజ్యమేలుతున్నప్పుడు ఇక 'ఆనందం' ఎలా ఉంటుంది? హడావిడి...కంగారు... పరుగులు తప్ప! ఏదేమైనా ఒక 'సంప్రదాయం'లో ఆనందం అనే 'సూత్రం' దూరమైతుందనేది మాత్రం నిజం!

ఇక 'పండుగ'ల్లో కూడా ఎవరి ఫోన్లలో వారు బిజీగా ఉంటూ అదే 'ఆనందం' అనే భ్రమలో బ్రతికేస్తున్నారు. నలుగురు కలిసే సమయంలో కూడా చేతిలో 'ఫోన్'తో లీనమైపోతున్న ఈతరం నిజమైన ఆనందంలో ఆనందాన్ని మళ్ళీ అనుభవిస్తారా అనేది పెద్ద ప్రశ్న!

ప్రపంచాన్ని మనం మార్చలేమేమో గానీ కనీసం మనం, మన కుటుంబ సభ్యులతో ఆనందంగా గడిపే క్షణాలని వెనకేసుకుందాం! నలుగురు కలిసి నప్పుడైనా 'సెల్'ఫోన్‌ని కాస్త పక్కన పెడదాం.... మనుషుల మాటల్ని ప్రత్యక్షంగా విందాం!

అందరూ హాయిగా, ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటూ.....





*(ఇవి ఎవరినో కించ పరచడానికి చెప్పటం లేదు. ఈ మధ్య నేను వీక్షించిన కొన్ని బాధాకరమైన ఆనందలేమి సంఘటనలకు ప్రతిస్పందన)*


డియర్ రాము గారు, నవంబర్ 23 సంచికని నేను ఎదురు చూడనంత ఆకర్షణీయంగా తీసుకువచ్చారు. మీకు కృతజ్ఞతలు. ఇంకా కార్టూనిస్ట్‌లు, రచయితలు, పాఠకులు, శృంగారం డాట్ కామ్ ఎడిటర్, అభిమానులు, డిటిపి ఆపరేటర్... ఇంకెందరో నామీద అభిమానాన్ని అనేక విధాలుగా ఈ సంచికలో వ్యక్తం చేశారు. వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు.

**-మల్లాది వెంకటకృష్ణమూర్తి, మాంట్రియెల్**




**✦ కండ్లకుంట శరత్ చంద్ర, రచయిత.**

**మ**ల్లాది వెంకటకృష్ణమూర్తిగారి పై హాస్యానందం ప్రత్యేక సంచిక అత్యద్భుతంగా ఉంది! రాము గారు చేసిన పత్రిక డిజైనింగ్ ఎప్పటిలాగే, చాలా ఆసక్తికరంగా ఉంది!(ఎడిటోరియల్‌లో దాసరి నారాయణరావు గారిని గుర్తు చేసే శైలిని, బ్రాకెట్‌లో రాసి గుర్తు చేయడంతో సహా). నవంబర్ సంచిక, ఎందరో పాఠకులు, రచయిత(త్రు)లు, కార్టూనిస్టులు, మల్లాదిగారిపై తమ అమూల్యమైన అభిప్రాయాలు, సరికొత్త ఆర్టికల్స్‌తో కలిపి హాస్యరసోపేతమైన విందు ఇవ్వడంలో సహాయం చేసింది. మల్లాది గారు, చాలా ఓపికగా ప్రశ్నలకు, చాలా ఆసక్తికరమైన సమాధానాలు ఇచ్చారు. ఒక్కసారిగా, మల్లాదిగారి హాస్య రచనలన్నీ కళ్లముందు కదలాడినట్లు అయ్యింది. ఈ సంచిక చదివిన వారు, మల్లాది గారి పాత రచనలు కొని, చదివే అవకాశం నిస్సందేహంగా ఉంది. ఇందరితో అనుసంధానం అవుతూ, సంభాషిస్తూ, పత్రికను ఇంత అందంగా తీర్చిదిద్దినందుకు మరోసారి రాముగారికి ధన్యవాదాలు, అభినందనలు తెలియ జేస్తూ...




**✦ డా॥ రావెళ్ళ శ్రీనివాసరావు, విజయవాడ**

**న**వంబర్ హాస్యానందం ముఖచిత్రంపై వేసిన సరసిగారి కార్టూన్ అద్భుతంగా ఉంది. మల్లాది గారిపై ప్రత్యేక సంచిక వేయాలన్న తలంపు రాము గారికి ఎలా తట్టిందో ఏమో గాని, ఇది చాలా గొప్ప విషయం. ఒక రచయిత గురించి ఇంత వివరంగా వేసిన పత్రిక హస్యానందం మాత్రమేనని చెప్పక తప్పదు. మల్లాది గారిపై కార్టూనిస్టులు సంధించిన కార్టూన్‌లు అద్భుతంగా ఉన్నాయనే చెప్పాలి. కే.వి.వి. సత్యనారాయణ, పులిపాటి దుర్గారావు గార్ల అభిప్రాయాలు చాలా బాగున్నాయి. అలాగే మల్లాది గారు కార్టూనిస్టుల, రచయిత(త్రు)ల ప్రశ్నలకు ఇచ్చిన సమాధానాలు ఎంత సింపుల్‌గా ఉన్నాయో... అంతే లోతుగా ఉన్నాయి. మల్లాదిగారి గురించి ఇంకా చాలా అభిప్రాయాలు మిగిలిపోయి ఉంటాయి. వాటిని మరో సందర్భంలో వేస్తే బాగుంటుందని నా అభిప్రాయం. 2004లో మల్లాదిగారి జోక్స్ ఇదే హాస్యానందంలో సమీక్ష చేసే అవ కాశం దక్కింది. మరలా 20 ఏళ్ల తరువాత సినిమాగా వచ్చిన ఆయన నవల 'వెడ్డింగ్ బెల్స్' నవలకు తెర రూపమైన గోల్‌మాల్ గోవిందం సినిమాను రివ్యూ చేసే అవకాశం దక్కడం నా అదృష్టంగా భావిస్తు న్నాను. ప్రతి సంచికా ప్రత్యేక సంచికగా తీర్చిదిద్దుతున్న హాస్యానందానికి నమస్సులు.

**✦ మధు నివ్రితి పి.ఎస్, సికింద్రాబాద్.**

**మ**ల్లాదిగారి విశ్వరూపం చూసాం, ధన్యోస్మి! (నవంబర్ 2023 సంచిక హాస్యానందం చదువుతున్నప్పుడు). 100కు పైగా నవలలు వ్రాసారని, కొన్నిటిని 4 భాషల్లో (తెలుగు, కన్నడ, తులు, హిందీ) సినిమాలుగా వచ్చాయి అని చదివి ఆశ్చర్య పోయాము. అన్ని జనరేషన్ పాఠకులకు నచ్చేలా రచనలు చేయటం అతడికే సాధ్యం! మన మల్లాది సాధ్యుడు- అసాధ్యుడు! రెండూనూ! అమ్మ బాబోయ్! ఒక్కటా, రెండా... ఆయన శక్తి- యుక్తులు, కోణాలు... కథా రచయిత, డైలాగ్-స్క్రీన్ ప్లే రచయిత, టీవీ సీరియల్ డైరెక్టర్, కార్టూనిస్ట్, రకరకాల వైవిధ్య భరితమైన రచనలు... ఇతరత్రా... ఇదో అంతులేని కథ! మల్లాదిగారి ముఖం-రూపురేఖలు లేకుండా ఇచ్చిన కార్టూన్లు అన్నీ బావున్నాయి! ఇలాంటి కార్టూన్లు మొట్టమొదటిగా చూస్తున్నాం మా జీవితంలో! నవ్వు- చకితం రెండూ ఇచ్చాయి.

**✦ పి.వి. శ్రీనివాస్ శ్రీలేఖ, హైదరాబాద్.**

**న**వంబర్ 2023 హాస్యానందం మల్లాది గారి ప్రత్యేక సంచిక సూపర్ లీ సూపర్. నవంబర్ సంచికలో ఒకటా, రెండా... అన్నీ (పేజీలు) హైలైట్స్ యే. వారి కథలు, కార్టూన్లు చిన్న పిల్లలను కూడా కడుపుబ్బా నవ్విస్తాయి. అందుకే కాబోలు, యాదృచ్ఛికంగా వారి జన్మదినం (13 నవంబర్) కూడా బాలల ఫేవరేట్ చాచా నెహ్రూ జన్మదినంకు (14 నవంబర్) కు దగ్గరగా ఉన్నది. హాస్యంతో సహా సస్పెన్స్ కలిపి, ఏదీ తగ్గ కుండా... వడ్డించే రచయిత కేవలం మల్లాది వెంకట కృష్ణమూర్తి అనటంలో అతిశయోక్తి లేదు. మీ పత్రిక చదివాక, గూగుల్‌లో మల్లాదిగారి ఫోటో కోసం వేతికాం మా ఇంటిల్లిపాది. ప్చ్! లేదు. ఇంత ప్రఖ్యాత రచయిత ముఖం ఎలా ఉంటుందో ఎవ్వరికీ తెలియదు అంటే... ఇది కూడా ఒక ప్రపంచ రికార్డ్ యే... గిన్నీస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో ఇవ్వాలి... అని మా సూచన. వారి నుండి ప్రతి మనిషి రెండు విషయాలు నేర్చుకోవచ్చు... ఎలా చేయాలి, ఎలా చేయకూడదు... రచనలు, వాక్కు ఇతరత్రా ఏ విషయం లోనైనా సరే! అప్పుడు వద్దన్నా విజయం తథ్యం, జీవితంలో. మల్లాది గారి రచనల నుండి వెలువడిన హాస్య చిత్రాల గురించి క్లుప్తంగా వ్రాశారు కేవలం ఒక్కపేజీలో (ష్... గప్ చుప్!, చంటబ్బాయ్, రెండు రెళ్ళ ఆరు, డబ్బెవరికి చేదు, లక్కీ ఛాన్స్, గోల్ మాల్ గోవిందం, శ్రీవారి శోభనం). రాసిన వారికి, సంపాదకులకు మల్లాది గారికి శతకోటి అభినందనలు, ధన్యావాదాలు.



# బాపురమణ అకాడమీ

ఆత్రేయపురం-హైదరాబాద్

గౌరవాధ్యక్షులు
'కళారత్న' బిక్కిం

ప్రధాన కార్యదర్శి
'కళామిత్ర' వేగిరాజు సుబ్బరాజు

# బాపురమణ పురస్కార ప్రదానోత్సవం 2023

**డిశంబర్ 15, శుక్రవారం సాయంత్రం 6గంటలకి**
**తెలంగాణ సారస్వత పరిషత్తు, తిలక్‌రోడ్, హైదరాబాద్**

ప్రముఖ చిత్రకారుడు

డా॥ ఏలే లక్ష్మణ్ గారికి- 'బాపు' పురస్కారం

ప్రముఖ రచయిత

శ్రీ మాడభూషి దివాకర బాబు గారికి- 'రమణ' పురస్కారం

ప్రముఖుల సమక్షంలో జరిగే ఈ వేడుకకి

## అందరూ ఆహ్వానితులే

అవార్డు గ్రహీతలు




Regd Off: Plot No - 51/2P, Road No-2, Tulasi Nagar, Opp. JNTU, HMT Hills Road, Kukatpally, Hyderabad-72
Ph: 9490608899, 9848208899. Email: aatreyapuram@gmail.com

# ఈ నెల ప్రోత్సాహక బహుమతులు

మన కార్టూనిస్ట్‌లను ప్రోత్సాహించాలనే సదుద్దేశంతో
ప్రతి నెలా హాస్యానందంకు వచ్చిన కార్టూన్‌లలోంచి కొన్ని మంచి కార్టూన్లకు
**ఇచ్చే ప్రోత్సాహక బహుమతులు.**




కార్టూన్ ఇష్టులు
**శ్రీ కె.వి.వి.సత్యనారాయణగారు**
**ఈ కార్టూన్‌కి రూ.1000/-లు**
బహుమతిగా ఇస్తున్నారు.






కార్టూనిస్ట్
**శ్రీ జె.ఎస్.ఆర్.**
(జె.శ్రీరామచంద్రమూర్తి గారు)
వారి తల్లి దండ్రుల జ్ఞాపకార్థం
**ఈ కార్టూన్‌కి 500 రూపాయలు**
బహుమతిగా ఇస్తున్నారు.








**శ్రీకుప్పచ్చి సుందరేశయ్య,**
**శ్రీమతి సత్యవతి వార్లు**
ఈ కార్టూన్‌కి **500 రూపాయలు**
బహుమతిగా ఇస్తున్నారు.




కార్టూనిస్ట్
**ఎమ్.డి. రాజ్ మహమ్మద్ గారు**
ఈ కార్టూన్‌కి **500 రూపాయలు**
బహుమతిగా ఇస్తున్నారు.



# మోడ్రన్ మేరేజెస్


ముహూర్తం టైమైంది.- తాళి కట్టు నాయనా -
స్టాప్-కట్టొద్దు- నాకు ఏంగిల్ కుదిరేవరకు ఆగు..ఫ్రెండ్
అమ్మాయి వంక కాదు కెమెరా ని చూడు
అమ్మాయి ని చూస్తూ కాదు - వీడియో చూస్తూ కట్టు-
అయ్యా-ఈ షూటింగ్ వీడియో వాళ్ళు...కళ్యాణ మండపం మీదుండగా సంప్రదాయ పద్ధతి పెళ్ళి చేయించడం నావల్ల కాదు..నే పోతా-
ప్లీజ్..కాసేపాగండి..కడతాను
న్యూట్రెండ్ పేరుతో ఈ పాటలేంటి, డాన్సులేంటి? అమ్మాయిని అబ్బాయి తీసుకు రావడమేంటి...ఇది మన సంప్రదాయం కాదని..చెప్పుతున్నా వినట్లేదు నన్నెందుకు పిలిచారు...
స్టెప్పులు ఇంకా మాస్గా నాటుగా ఉండాలి!
ఊ అంటావా మావా.. ఊఊ అంటావా మావా

## గుళ్ళపల్లి అరుణకుమారి స్మారక కార్టూన్ పోటీ-2024



హాస్యానందం సౌజన్యంతో...

ప్రముఖ కార్టూనిస్ట్ **శ్రీ దాస్ గారి**
**శ్రీమతి గుళ్ళపల్లి అరుణ కుమారిగారి స్మారకార్థం**
వారి కుమార్తెలు
శ్రీమతి స్పందన, శ్రీమతి సునీలలు
ఈ కార్టూన్ పోటీ నిర్వహిస్తున్నారు.

| | |
|---|---|
| మొదటి బహుమతి | -రూ.3,500/- |
| రెండవ బహుమతి | -రూ.2,500/- |
| మూడవ బహుమతి | -రూ.1,500/- |
| 5 ప్రత్యేక బహుమతులు | -రూ.500/- |

కార్టూన్లు ఈ మెయిల్‌కి పంపవలెను
**gcpadmadas@gmail.com**

ఏమైనా సందేహాలుంటే ఈ కింది
నెంబర్లకు ఫోన్ చేయండి
బాచి-9848992433
పద్మదాస్-8985226622

బహుమతి ప్రదానోత్సవ సభ
జనవరి26న విజయవాడలో నిర్వహించబడుతుంది.
వేదిక వివరాలు జనవరి హాస్యానందంలో ప్రకటిస్తాం!

**కార్టూన్లు చేరవలసిన ఆఖరు తేదీ :**
**20-12-2023**

---

**డా॥కె.వి.రమణ, ఐ.ఎ.ఎస్(రి)**
**ఆశీస్సులతో**
## గుదిబండి వెంకట రెడ్డి, హాస్యానందం సౌజన్యంతో నిర్వహిస్తున్న కార్టూన్ పోటీ



శ్రీ గుదిబండి వెంకట రెడ్డి గారు
కార్టూనిస్టులను ప్రోత్సాహించాలనే
సదుద్దేశంతో ఈ పోటీ నిర్వహిస్తున్నారు.
కార్టూనిస్టు మిత్రులు అందరూ పాల్గొవాలని
మా మనవి

**10 బహుమతులు**
**ఒకోక్కటి1000 రూపాయలు**

**మెమొంటో + సర్టిఫికెట్**

**అంశం ఏదయినా అవచ్చు కానీ**
**నవ్వొచ్చే కార్టూన్లకి ప్రాధాన్యం.**

బహుమతుల ప్రదానోత్సవ సభ ఫిబ్రవరి-12, 2024
త్యాగరాయ గానసభ, హైదరాబాదులో జరుగుతుంది.

**పోటీలకు వచ్చిన కార్టూన్లతో సావనీర్**
**విడుదల చేయడమౌతుంది .**

కార్టూన్లు చేరవలసిన ఆఖరి తేదీ:
**డిశంబర్, 10, 2023**
ఈ మెయిల్‌కి కార్టూన్లు పంపవలెను-
**hasyanandampoteelu@gmail.com**

వివరాలకు :
**9849630637, 9849882783**



హాస్యానందం
సౌజన్యంతో
రెండు పోటీలు

## పాలపర్తి రాజగోపాల్, ఉమాదేవి స్మారక ఉగాది కొసమెరుపు మినీ హాస్య కథల పోటీ

'జ్యోతిష విశారద' శ్రీ పాలపర్తి శ్రీకాంత్ శర్మ
వారి తల్లిదండ్రుల స్మారకార్థం
ఈ మినీ హాస్య కథల పోటీ నిర్వహిస్తున్నారు.
రచయితలు, రచయిత్రులు పాల్గొని ఈ పోటీని
విజయవంతం చేయాలని కోరుతున్నాం!

**ఒక్కో కథకి 1000 రూపాయలు చొప్పున 10 బహుమతులు**

**ఏప్రిల్ సంచికలో ప్రచురించే ఒకో కథకి 500 రూపాయల చొప్పున 10 ప్రత్యేక బహుమతులు**

కథలు ఎంత చిన్నవైతే అంత ప్రాముఖ్యం.
(అచ్చులో అరపేజీ దాటకూడదు)
కొసమెరుపు అదిరిపోవాలి!
ఇవే నిబంధనలు... ఇవి కచ్చితంగా పాటించి...
కొత్తగా నవ్వులు కురిపిస్తే చాలూ బహుమతి మీకే!

**కథలు చేరవలసిన ఆఖరు తేదీ జనవరి-30,2024.**

ఈ మెయిల్‌కి కథలు పంపవలెను-
hasyanandampoteelu@gmail.com

## NCCF

(North Coastal Andhra Cartoonists Forum )
విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో

## కార్టూన్ల పోటీ 2024

క్రోధినామ సంవత్సర ఉగాది సందర్భంగా
జాతీయస్థాయి కార్టూన్ పోటీలు
NCCF వారు నిర్వహిస్తున్నారు.

**అత్యుత్తమమైన 5 కార్టూన్లకు ఒక్కోదానికి రూ 1000/- చొప్పున నగదు బహుమతులు.**
**&**
**ఉత్తమమైన 30 కార్టూన్లకు రూ 200/- చొప్పున బహుమతులు.**

నిబంధనలు:

- ✦ దేశవిదేశాల్లోనున్న తెలుగుకార్టూనిస్టులందరూ పాల్గొనవచ్చును.
- ✦ ప్రతీ కార్టూనిస్టూ మూడు కార్టూన్ల వరకు పంపవచ్చును
- ✦ A4 సైజులో 300dpi లో jpg / jpeg ఫైల్ ఫార్మాట్‌లో కలర్‌లోగానీ/ బ్లాక్ అండ్ వైట్ లో గానీ వేసిపంపాలి.
- ✦ మీకు నచ్చిన సబ్జెక్టుపై వినూత్నంగా వేసిన నవ్వించే కార్టూన్లను మాత్రమే పంపండి. కేప్షన్ లెస్ కార్టూన్లకు ప్రాధాన్యత ఉంటుంది.
- ✦ బహుమతి పొందిన 35 (5+30) కార్టూన్లు ఏప్రిల్2024 హాస్యానందం సంచికలో ప్రచురించబడతాయి.

**మీ కార్టూన్లను 20-2-2024 తేదీ లోగా ఈ క్రింది ఈ మెయిల్ కు పంపవలెను.**
nccfvisakhapatnam@gmail.com

ఇతర వివరాలకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
టి.ఆర్.బాబు- 9440561425, లాల్- 9247783307

**బహుమతి ప్రదానోత్సవ వివరాలు హాస్యానందం ఏప్రిల్ సంచికలో ప్రచురించబడతాయి.**




**డాక్టర్ కప్పగంతు రామకృష్ణ**
*ఆంధ్రప్రదేశ్ తెలుగు, సంస్కృత అకాడమీ పాలక మండలి సభ్యులు*
90320 44115

**ఆధునికత పెరిగిన ఇప్పటి తరంలో భాష కూడా ఎన్నో ఆధునిక పోకడలు పోతోంది. దీని వల్ల అర్థాలు మారి అనర్థాలు జరుగుతున్నాయి. తెలుగు మాట్లాడే క్రమంలో జరిగే పొరపాట్లు, వాటివల్ల జరిగే తప్పులు, వాటిని సరిచేసుకోవాల్సిన విధానాలు అందరికీ తెలియజేయాలనే సంకల్పంతో... భాషా చమత్కారాన్ని ఉపయోగిస్తూ చేస్తున్న ప్రయత్నం ఇది.**

**(అక్టోబర్ సంచిక తరువాయి)**

**ఓ** చేత్తో కాఫీ కప్పు, మరో చేత్తో దినపత్రిక... మా మాస్టారి భోగమే భోగం అంటూ సన్నాయి నొక్కులు మొదలుపెట్టింది 'రత్నం'.

ఇంతలో ఉన్నట్లుండి నా ముఖంలో రంగు మారడం గమనించిందో ఏమో... "ఏమిటండీ..." అంటూ కంగారుగా అంది.

"ఈ వార్త చదివావా? తిరుపతి శ్రీ వెంకటేశ్వరస్వామి వారికి ఢిల్లీకి చెందిన వ్యాపారి వజ్రవైఢూర్యాలు సమర్పించాడట!" అంటూ ఆ వార్త ఉన్న పేజీని శ్రీమతికి చూపించా.

"అవునండీ... గొప్ప భక్తుడు. ఎంత సంపద ఉంటే మాత్రం దేవుడికి ఖర్చు చెయ్యాలన్న ఆలోచన వస్తుందా ఏం?..." అంటూ పేపరుని కళ్ళకద్దుకుంది అమాయక 'రత్నం'.


"నీకు భక్తి తప్ప బుర్ర లేదే! **వెంకటేశ్వర స్వామి** అని రాయకూడదు. **వేంకటేశ్వరుడు** అని రాయాలి! అలాగే... **వైఢూర్యం** అనకూడదు. అది ఎంత గొప్ప ఖరీదు చేసేదైనా, **వైదూర్యం** అనే రాయాలి. పలకాలి కూడా. ఇది కూడా ఈ వార్త రాసేవాడికి, దిద్దేవాడికి కూడా తెలియదు. అయినా..."

"ఇక చాలు! ఆపండి!!" అంటూ నా మాటలకు అడ్డుపడింది రత్నం. "ఇచ్చేవాడికి, పుచ్చుకునేవాడికి లేని బాధ మీకెందుకు..." అంటూ ఎప్పటిలాగే నన్నూ, నా తెలుగునూ తిట్టడం మొదలుపెట్టింది 'రత్నం'.

"నీకో మాట చెప్పనా రత్నం... **ఇచ్చేవాడికి, పుచ్చుకునేవాడికి** అనకూడదు. **ఇచ్చేవాడికీ, పుచ్చుకునే వాడికీ** అనాలి. రెండు పదాల్లో చివరి అక్షరానికి దీర్ఘం ఉంటేనే ఇద్దరికీ అనే అర్థం వస్తుంది... అలాగే..." అంటూ ఇంకో మాట చెప్పబోయేసరికి...

"ఆపండాపండి!" అంటూ గర్జించింది 'రత్నం'.

"ఇంకొక్కమాట అంటే నా మీద ఒట్టు. అయిందానికీ కానిదానికీ అస్తమానం ఒత్తులూ, దీర్ఘాలూ అనుకుంటూ ఏమిటో నస... అప్పటికీ అమ్మమ్మ చెబుతూనే ఉంది. పాతిక ఎకరాల మాగాణి ఉందని... ఆ బందరు సంబంధం చేసుకున్నా పోయేది... అవన్నీ కాదనుకుని, గవర్నమెంటు ఉద్యోగం అని మా నాన్న తెలుగు మాస్టారికిచ్చి చేసారు... ఏమైనా అంటే ఆయన్ను అనాలి. అయినా నా రాత ఇలా ఉంటే ఆయన మాత్రం ఏం చేస్తాడు?!"... ముక్కు చీదుతూ సాధింపు దండకం మొదలుపెట్టింది.





"ఇప్పుడు నాకు నచ్చావే రత్నం! తప్పు లేకుండా ఒత్తులూ, దీర్ఘాలూ అన్నావు చూడు. అదీ సరైన మాట. నా పేరు నిలబెట్టావే!"... అనేసరికి అంత కోపమూ చల్లారిపోయింది నా రత్నానికి.

"మాటల్లో పడి వంట సంగతే మర్చిపోయాను. మీకు ఇష్టమని గుత్తివంకాయలు తెచ్చాను. పచ్చడి చేసి పెడతాను!" అంటూ వంటింట్లోకి నడిచింది.

"హమ్మయ్య! పాచిక పారింది. వాన వెలిసింది."

✦✦✦




"బావగారూ! కులాసానా? ఈ మధ్య మనం కలుసుకోవటం చాలా అరుదైపోయింది..." అంటూ చనువుగా పలకరిస్తూనే నా పక్కనే కుర్చీ లాక్కుని మరీ కూర్చున్నాడు గుర్నాథం.

దాదాపు పదేళ్ళుగా... పక్క పక్కన ఇళ్ళల్లో ఉండటం వల్ల అలా వరుసలు కలిపేసుకున్నాం.

"బాగున్నానయ్యా గుర్నాథం! ఏంటీ సంగతులు? అరుదుగా కలుసుకోవడం కాదు. పని లేనిదే నువ్వు మా గుమ్మం వైపు తొంగి చూడటం కూడా మానేసావు. అదీ అసలు సంగతి" అంటూ నేనూ చనువుతో మాట కలిపాను.


"మరేం లేదు బావగారూ... ఊరు నుంచి మా నాన్న ఫోన్ చేసారు. ఇంట్లో భావి పూడ్దామని అనుకుంటున్నారట... మిమ్మల్ని మంచిరోజు అడగమన్నారు...కాస్త పంచాంగం చూసి..." అంటున్నాడో లేదో...

"పంచాంగం కాదు. నీ తలకాయ్ చూస్తా!" అంటూ నేను కంచుకంఠంతో అరిచేసరికి అందరూ ఉలిక్కిపడ్డారు. వంటింట్లో ముచ్చట్లు చెప్పుకుంటున్న ఆడవాళ్ళు ఒక్కసారిగా పరిగెత్తుకుంటూ హాల్లోకి వచ్చారు.

"అన్నయ్య గారు తెలుగులో ఏదో తప్పు మాట్లాడినట్లున్నారు ఒదినా!... ఆయనకు ఆవేశం వచ్చేసింది!" అంటూ మా ఆవిడ అసలు విషయం పట్టేసింది.

పూనకం వచ్చిన వాళ్ళని పట్టుకున్నట్టు నా రత్నం అప్పటికే నన్ను పట్టుకుని ఊపుతూ ఆవేశం తగ్గించే ప్రయత్నం చేస్తోంది.

"ఇంతకీ ఏమన్నారండీ?..." అంటూ గుర్నాథం భార్య అయోమయంగా భర్తను బతిమి లాడుతోంది.




"నేనేమీ అనలేదే బాబూ... భావి పూడ్చటానికి పంచాంగం చూడమన్నా. అంతే..." అంటూ గుర్నాథం బిక్కమొహం వేసాడు.

"అదిగో... మళ్ళీ అదే మాట! భావి ఏమిటి భావి! **భావి** కాదు! **బావి** అనాలి. భావి అంటే భవిష్యత్తును సూచించే పదం. భవిష్యత్తును పూడుస్తావా?... ఎవరి భవిష్యత్తు పూడుస్తావ్?" అంటూ ఆవేశంగా, వివరంగా చెప్పా.

గుర్నాథం, అతడి భార్య ఏం మాట్లాడాలో తెలియక అయోమయంగా దిక్కులు చూస్తున్నారు.

"ఈ మాత్రం దానికి లంకాదహనం చేసే సారు కదండీ... మొన్నటికి మొన్న కూడా ఇదే వరుస. కల్యాణి గారి అమ్మాయి పెళ్ళిలో భోజనాలప్పుడు ఎవరో భోజనాలకు పిలుస్తూ 'ధోవతి' కట్టుకోమన్నారు. **ధోవతి** కాదు **దోవతి** అంటూ నానా యాగీ చేసారు. ఎవరో హైటెక్ పిల్ల భావగారు అన్నదని ఆ అమ్మాయిని పిలిచి భావగారు కాదు బావగారు అనాలంటూ అరగంట క్లాసు పీకారు. ఇందేం తెలుగు పిచ్చండి బాబూ..." అంటూ నాకో మొట్టికాయ, డిప్పకాయ, లెంపకాయ (ముద్దుగానే లెండి) బహుమతి ఇచ్చి, గుర్నాథానికి, అతడి భార్యకీ ఫిల్టర్ కాఫీ కప్పులు అందించింది రత్నం.

"తెలుగు పిచ్చి తగ్గించుకునే వరకూ మీకు కాఫీ చుక్క కూడా ఇవ్వను. మీకిదే శిక్ష!" అంటూ గుర్నాథం దంపతుల ముందు ఫోజు కొట్టింది.

హతవిధీ!

**తెలుగుని సంస్కారించే మాస్టారిగారి మరి కొన్ని పాట్లు వచ్చే సంచికలో...**


# నవ్వులాట

గాంధీ మనోహర్, 98490 51846

## చెప్పు పోయింది!

**భా**ర్యా భర్తలైన చలపతి, రాజమ్మలు తమ నాలుగు సంవత్సరాల కొడుకుని తీసుకుని గుడికి వచ్చారు.

జనాలు బాగా వున్నా తమకి ఏ ఇబ్బందీ లేకుండా దర్శనం తొందరగా జరిగినందుకు దేవుడు తమ పాలిట ఉన్నాడని రాజమ్మ మురిసిపోయింది.




ఇంతలో రాజమ్మ కొట్టిన కొబ్బరికాయ కుళ్లి పోయి ఉండడంతో అపశకునం జరుగుతుందేమోనని భయపడిపోయింది. కానీ అది కుళ్ళి పోయిన బాపతు కాదానీ, అందులో వున్నది వువ్వు అనీ, అలా ఉండడం మంచి శకునమే అని అక్కడి పూజారి చెప్పడంతో ఊపిరి పీల్చుకుంది రాజమ్మ.

గుడి బయటకు వచ్చిన రాజమ్మకు తన చెప్పులు కనిపించలేదు. వాటి కోసం ఆ చుట్టు పక్కల ఎక్కడ వెతికినా కనిపించ లేదు.

'చెప్పులు పోతే దరిద్రం పోయినట్టటా... అయినా నీవి చాలా పాత చెప్పులు... పోతే పోయాయి. ఇక ఇంటికి వెళ్దాం పద!" అని చలపతి అంటే రాజమ్మ ఒప్పుకోకుండా ఆ చెప్పుల దొంగని శాపనార్థాలు పెడుతూ–

"అవి పాత చెప్పులు కావు... కొని సంవత్సరం కూడా కాలేదు... పైగా అవి వంద రూపాలు పెట్టి కొన్నాను" అని బాధగా అంది.

ఎంత వెతికినా చెప్పులు దొరకక పోయే సరికి నిరాశతో అక్కడే నిల్చుంది రాజమ్మ.

అక్కడ తిరుగుతున్న జనాలు ఎవరైనా తన చెప్పులు వేసుకుని వున్నారేమోనని వాళ్ళ వాళ్ళ కాళ్ళ కేసి అబ్జర్వ్ చేస్తూ ఉండిపోయింది.

భర్త ఎంత చెప్పినా వినిపించుకోకుండా చెప్పులు దొరికే వరకు కదిలే ప్రసక్తే లేదు అని భీష్మించుకు కూర్చుంది రాజమ్మ.

కోతులేమైనా తీసుకెళ్లాయేమోనని అనుమానం వచ్చి అక్కడున్న వాళ్ళని అడిగింది.

ఇక్కడ వున్న కోతులు అలాంటి పని చేయవని వాళ్ళు శెలవిచ్చారు.

ఇదిలా వుండగా... పిల్లాడు నీళ్ళు కావాలని అనడంతో బండి డిక్కీలో పెట్టిన నీళ్ళ బాటిల్ తీసుకుని రావడానికి వెళ్ళాడు చలపతి.

గుడి బయట పార్క్ చేసిన తమ బండి దగ్గరకు వచ్చాడు చలపతి. రాజమ్మ చెప్పులు ఆ బండి దగ్గరే వున్నాయి.

రాజమ్మ తన చెప్పుల్ని గుడి బయట చెప్పుల స్టాండ్‌లో అయితే డబ్బులు ఇవ్వాల్సొస్తుందని, తమ బండి కింద వదిలొచ్చిన విషయం మర్చిపోయినట్టుంది రాజమ్మ. ఆ విషయం చలపతి వెళ్లి చెప్పడంతో రాజమ్మ ఆనందంగా పరుగున వచ్చింది. అక్కడ చెప్పులు సేఫ్‌గా ఉండడంతో దేవుడికి దణ్ణం పెట్టుకుంది.

పోయిన వందరూపాయలు దొరికినట్టు ఉబ్బి తబ్బిబైన రాజమ్మ– 'దేవుడు తనకి ఎప్పుడూ అన్యాయం చేయడు' అని చలపతితో గర్వంగా చెప్పుకుంది.

✦✦✦

చలపతి, రాజమ్మల ముద్దుల కొడుకు హ్యాపీ బర్త్‌డే రానే వచ్చింది. వాడికోసం ఐదువందలు పెట్టి చెప్పుల్ని కొనుక్కొచ్చాడు చలపతి.

ఎందుకు ఇంత రేటు పెట్టి కొన్నావని... రాజమ్మ అంటే ఏదో సర్ది చెప్పాడు.

పుట్టిన రోజుని పురస్కరించుకుని కొడుకుని గుడికి తీసుకుని వెళ్ళాలనుకున్నారు.

చలపతి తన కొడుక్కి కొత్త చెప్పుల్ని తొడుగుతుంటే... పోతాయనే ఉద్దేశంతో రాజమ్మ వద్దంది. కానీ చలపతి 'మనం గుడి లోపలికి వెళ్ళినప్పుడు ఈ చెప్పుల్ని బండి డిక్కీ లో పెట్టి వెళ్దాం' అని చెప్పి రాజమ్మ అనుమానానికి అడ్డుకట్ట వేశాడు.

రాజమ్మ ఈసారి మంచి చెప్పుల్ని కాకుండా బాగా అరిగిపోయిన... బాగా పాత చెప్పుల్ని వేసుకుని గుడికి బయలుదేరింది. అలాగే చలపతికి కూడా ఎవరూ దొంగతనం చేయడానికి కూడా ఇష్టపడని చెప్పుల్ని ఇచ్చింది రాజమ్మ. చలపతికి అవి ఇష్టం లేకపోయినా భార్యతో వాదించడం ఇష్టం లేక వాటినే వేసుకుని బయలుదేరాడు.

గుళ్ళో బాగా దర్శనం అవడంతో పాటు... అక్కడ ఎవరో వ్రతం చేస్తూ రాజమ్మకు... ఓ జాకెట్ పీసు, పావుకిలో పసుపు, కుంకుమ, ఓ కొబ్బరికాయ... ఇలా ఏవేవో ఇచ్చారు. ఫ్రీగా అవన్నీ రావడంతో రాజమ్మ తన అదృష్టానికి కృతజ్ఞతలు చెప్పుకుంది.

గుడి నుండి బయటికి రాగానే డిక్కీలో వున్న చెప్పుల్ని తీసి తన కొడుక్కు తొడిగాడు చలపతి.

గుడి నుండి ఇంటికి తిరిగి వచ్చాక చూస్తే వాళ్ళ కొడుకు ఒక కాలి చెప్పు ఎక్కడో జారిపోయింది.

వద్దని చెప్పినా కొడుకుకి కొత్త చెప్పులు చలపతి వేశాడనీ ఆడిపోసుకోబోయింది రాజమ్మ.

ఈ ప్రమాదాన్ని పసి గట్టిన చలపతి 'నువ్వు ఇంట్లోకి వెళ్ళు... ఇక్కడే ఎక్కడో దార్లో పడి పోయుంటుంది. నేను వెళ్లి తీసుకుని వస్తాను...' అని వున్న చెప్పుని చేత్తో పట్టుకుని అక్కడినుండి ఉడాయించాడు.

రూపాయి నష్టం వస్తే రాజమ్మ ఓ రోజంతా తను బాధ పడుతూ చలపతినీ బాధ పెడుతునే ఉంటుంది. అలాంటిది ఏకంగా ఐదువందల రూపాయల చెప్పులు పోయాంటే ఎంత గొడవ చేయాలో అంతా చేస్తుంది. ఈ విషయం చలపతికి బాగా తెల్సు. రోడ్ మీద చలపతి అటూ ఇటూ చూస్తూ వెతుకుతూ వెళ్తున్నాడు. కాస్త దూరంలో చెప్పులాగా కనిపిస్తే పరుగున వెళ్లి చూశాడు.

కానీ, అది చెప్పుకాకపోవడంతో నిరాశగా ఫీల్ అయ్యాడు.

గుడి వరకు వెతుక్కుంటూ, వెతుక్కుంటూ వెళ్ళాడు. కానీ ఎక్కడా కనిపించలేదు. ఇక చేసేదేమీలేక ఇది వరకు తను కొన్న చెప్పుల షాప్‌కు వెళ్లి అలాంటివే ఇంకో జత చెప్పులు కొని.. దొరికినట్టు భార్యతో అబద్ధం చెబుదామనుకున్నాడు.

ఇంతలో రాజమ్మ ఫోన్ చేస్తే చెప్పు దొరికినట్టు అబద్ధం చెప్పేశాడు.

చలపతి ఖర్మ కొద్దీ ఆ చెప్పులు స్టాక్ అయిపోయినట్టు ఆ చెప్పుల షాప్ వాళ్ళు చల్లగా చెప్పారు... మిగతా షాపుల్లో కూడా అడిగి చూశాడు. కానీ అలాంటివి మాత్రం ఎక్కడా దొరకలేదు.

మళ్ళీ ఇంతలో రాజమ్మ ఫోన్ చేస్తే లిఫ్ట్ చేయకుండా ఉండి పోయాడు.

ఇంటికెళ్తే భార్య ఎంత రాద్ధాంతం చేస్తుందో ఊహించకుని హడలి పోయాడు. భయంతో ఒళ్ళంతా చెమట పట్టింది. గుండె వేగంగా కొట్టుకోసాగింది.

చలపతి ఇంటికి వెళ్తూ రోడ్‌కు ఇరువైపులా చూసుకుంటూనే వెళ్తున్నాడు. కానీ పోయిన చెప్పు జాడ కనిపించలేదు.

అలాగే ఇంటి దగ్గరకు వచ్చేశాడు చలపతి. ఇంటి బయటే నిలబడి లోపలికి వెళ్ళడానికి హెజిటేట్ చేస్తూ అక్కడే నిలబడ్డాడు.

ఇంతలో అనుకోకుండా తన స్కూటర్ కేసి చూశాడు చలపతి.

పోయిందనుకున్న చెప్పు స్కూటర్ చుట్టూ వున్న రాడ్ మధ్యలో చిక్కుకొని వుంది.


అది చూసి చలపతికి ఎగిరి గెంతులేయాల నిపించింది. తను చూస్తున్నది నిజామా, కలా అని తనని తాను గిల్లి చూసుకున్నాడు.

నొప్పి కలగడంతో అది నిజమే అని కన్ఫం చేసుకుని... ఆ చెప్పుని తీసుకుని విజయ గర్వంతో ఇంటిలోకి ఈల వేసుకుంటూ... వెళ్ళాడు చలపతి.










DAYAKAR
దోపిడి
ఆగు - ఒక్క షాట్ తో ఫుచ్చే పగిలిపోతుంది
కదిలావో కాల్చి పడేస్తా రాస్కెల్!!
నిజం చెప్పావో నిన్ను వదిలి పెడతా
కుయ్... కుయ్...
మేము ఎంత అడిగిన ఒక్క మాట మాట్లాడటం లేదేంట్రా?
బ్యాంక్ దోపిడి చేసిన 150 కోట్ల డబ్బు ఎక్కడ దాచారో చెప్పు..
కొన్ని గంటల తరువాత
మాట్లాడు రా
మాట్లాడక పోతే నిన్ను కాల్చి పడేస్తాం!
వా..... నీకు దండం పెడతాం దయచేసి మాట్లాడురా
హే డిటెక్టివ్! వీడు మూగ వాడిలా వున్నాడు
వరేయ్ - నువ్వు మూగ వడివా?
వీడి సంగతి ఏంటో తెలియాలి అంటే వీడికి మన డింగిరే కరక్ట్ పిలవండి!


వీడు బ్యాంక్ దోపిడి చేశాడని తెలిసి పట్టుకున్నాం...
వీడు నోరు తెరవడం లేదు... నీకు మూగ భాష తెలుసు కదా?
వీడితో మాట్లాడి విషయం రాబట్టు!
ఓకే బాస్!
ఆ సొమ్ము ఎక్కడుందో...
వీడికి తెలియదట
ఇన్స్పెక్టర్!
నేను ఏదైనా అనుకున్నానంటే చేసి చూపిస్తా!...
మర్యాదగా ఆ సొమ్ము ఎక్కడ దాచారో చెప్పు!...లేదంటే
నా గన్‌తో నీ బుర్ర పీస్ పీస్ చేస్తాను..
అయితే వాడు చెప్ప
దల్చుకోలేదు !!
ఏమంటున్నాడు?!
ఆ సొమ్ము ఎక్కడుందో చెప్పడట!
కాల్చాలంటే కాల్చుకోమంటున్నాడు!
నో.... కాల్చొద్దు... దోపిడి
ఎక్కడ వుందో చెబుతా....

# పారని పాచిక

గంగాధర్ వడ్లమన్నాటి
9908445969



**మధు నెమ్మదిగా కళ్ళు తెరిచి చూశాడు.**

**హాస్పిటల్ బెడ్ మీద పడి ఉన్నట్టు అర్థం చేసుకున్నాడు. అంతలోనే కాస్త భయంగా, తన కాళ్ళు, చేతులు వంకా చూసుకుని, తర్వాత ఒళ్ళు తడుముకు చూసుకున్నాక, కాస్త ప్రశాంతంగా– "ఉఫ్! హమ్మయ్య ఏం కాలేదురా దేవుడా!" అనుకున్నాడు మనసులో.**

అటుతిరిగి ఫోన్ మాట్లాడుతున్న నర్సుని వివరం అడుగుదామని– "సిస్టర్! సిస్టర్!!..." అంటూ పిలిచాడు... కాదు...కాదు... అరిచాడు!

కానీ మాట వచ్చింది కానీ శబ్దం బయటికి రాలేదు...ఒట్టి గాలి మాత్రమే బయటికి వచ్చింది. ఐదు నిమిషాల తర్వాత... మరోసారి ప్రయత్నించి చూశాడు.

మాట రాలేదు! దాంతో ఆ నర్సు వంక చిరాగ్గా చూస్తూ– "ఈ అమ్మాయి పేషంట్లని గాలికి వదిలి, ఎలా సెల్ మాట్లాడుతోందో, డాక్టర్‌గారు రానీ నీ పని చెప్తా!" అనుకున్నాడనుకుని అన్నాడు.

ఆమె ఒక్కసారి గిరుక్కున మధు వైపుకి తిరిగి... కళ్ళురిమి, పళ్ళు కొరికి –"ఏంటి!... ఏదో అంటున్నారు! ఇప్పటి వరకూ మీకే సెలైన్ అదీ పెట్టాను. ఇప్పుడే ఏదో రాంగ్ కాల్ వస్తే, ఎవరూ ఏవిటీ అని అయిదు నిమిషాల నుండీ మాట్లాడుతున్నాను!" చెప్పింది నర్స్ నాగమ్మ, సెల్ ఫోన్ కట్ చేసి.

దాంతో ఏవనాలో తెలియక – "సారీ... నా మాట బయటికి రాదనుకుని, మనసులో అనుకోవడం ఎందుకులే అని... కుల్లంకుల్లా ఇలా పైకి వాగేసాను. ఏవనుకోవద్దు!" చెప్పాడు.





"సరే...పర్లేదులెండి!..." మొక్కుబడిగా అందామె.

కొంచెం సేపు తర్వాత, తన ఫ్రెండ్ శేఖరానికి ఫోన్ చేసి విషయం చెప్పి, ఎవరితోనూ చెప్పకుండా ఆసుపత్రికి రమ్మన్నాడు.

"సరే..." అని, అతను ఓ అరగంటలో హాస్పిటల్‌కి వచ్చాడు.

"ఏంట్రా ఏవైంది?... ఎలా పడ్డావ్?..." అడిగాడు బెడ్ దగ్గరకి వచ్చి, తెచ్చిన బ్రెడ్ పక్కన పెట్టి, కాస్త కంగారుగా.

"ఏం లేదురా!... బైక్‌పై డెబ్బై కిలోమీటర్ల స్పీడుతో వెళ్తున్నాను. కానీ హఠాత్తుగా, 'ఏవండీ ఎంత వేగంగా వెళ్ళినా,యాభై కిలోమీటర్ల స్పీడు




దాటకండి!' అని మా ఆవిడ చెప్పిన జాగ్రత్తలు గుర్తుకు వచ్చాయి. అంతే! వెంటనే నేను బ్రేక్ వేసి స్పీడ్ తగ్గించేసాను. దాంతో వెనుక వస్తున్న కార్ వాడు నన్ను కోడిపెట్టని గుద్దినట్టు గుద్దిపడేసి, ఆపకుండా పోయాడు దరిద్రుడు. ఏదో గడ్డి వాము మీద పడి బతికాను కానీ, లేదంటే ఈ పాటికి ఆ గడ్డి మీదే నా బాడీని పడుకోబెట్టేవారు." అని భయంగా ఓ గుటక మింగి... "స్పృహ వచ్చిన తర్వాత ఐస్ తెరిచి చూస్తే ఈ ఐ.సి.యులో ఉన్నాను." దీనంగా చెప్పాడు.


"ఇది విన్నాక ఏమనాలో కూడా నాకు తెలియడం లేదు. సర్లే నీ అదృష్టం బావుండి కౌకు దెబ్బలతో పోయింది." అని క్షణం ఆగి...

"ఆc!...చెప్పడం మరిచా!...మీ ఆవిడికి ఫోన్ చేసి ఈ ఆసుపత్రికి రమ్మని చెప్పాను...వస్తూ ఉంటుంది." చెప్పాడు చిరునవ్వుతో.

"ఎంత పని చేశావ్‌రా దరిద్రుడా! వద్దని చెప్పినా హద్దు దాటి దానికెందుకు ఫోన్ చేసి రమ్మన్నావ్?... అది వచ్చిందంటే పుచ్చు ప్రశ్నలడిగి, నన్ను చచ్చు తిట్లు తిడుతుంది... అది వద్దు అని చెప్పినా నేను బైక్ కొన్నానని, చిచ్చు బుడ్డిలా నామీద అంత ఎత్తున లేచింది. బైక్ కొన్న కొత్తలో ఓసారి, బండి మీద వెళ్తుంటే కుక్క అడ్డం వచ్చిందని చెప్పాను. ఆ ముక్క పట్టుకుని, నాకు చుక్కలు చూపించింది. నన్ను నెలరోజులపాటు బండి ముట్టుకోనివ్వక పోయినా, ఉత్సాహం పక్క నెట్టి... ఆ బాధని తట్టుకు నిలబడ్డాను. ఇక ఇలా యాక్సిడెంట్ జరిగిందని చెప్తే... ఇక జీవితంలో నన్ను బైక్ నడపనివ్వదు. కనుక... కనుక..." అంటూ నసుగుతూ శేఖర్ వంక చూస్తూ ఉండిపోయాడు.

"ఏవిటి అలా చెప్పిందే చెప్తున్నావ్?!... బైక్ మీద నుండి పడ్డప్పుడు నాలుక్కరుచుకున్నావా?" అడిగాడు అందోళనగా చూస్తూ.

"అలా ఏం లేదురా శేఖర్!... నేను ఈ బెడ్డు మీద నుండి లేచి




నిల్చుంటాను. నువ్ పేషెంట్‌లా ఆ బ్రెడ్డు తింటూ... ఈ బెడ్డు మీద పడుకో. నా బండి తీసుకువెళ్ళి ఇలా యాక్సిడెంట్ చేసావనీ చెప్తాను!" అన్నాడు మధు, బ్రతిమాలుతున్నట్టు

"ఈ పాచిక పారుతుందా... లేక పాము మింగేస్తుందా?" అడిగాడు బుర్ర గోక్కుంటూ.

"ఈ పాచిక తప్పకుండా పారే తీరుతుంది... ఎందుకంటే, నా బట్టలు బానే ఉన్నాయి. పైగా తగిలింది కౌకు దెబ్బలే కదా!" అని క్షణం ఆలోచించి, శేఖరం ముక్కు మీద బలంగా ఓ గుద్దు గుద్ది, తల చెరిపేసి, అతని చొక్కా జేబు చించేసాడు. తర్వాత... మధు చక్కగా పాపిడి తీసుకుని తల దువ్వుకుని, మొహం కడుక్కుని, బట్టలు సరిచేసుకుని స్కూల్‌కి వెళ్ళే పిల్లాడిలా అతని మంచం పక్కన బుద్ధిగా నిలబడ్డాడు.

మధు వాళ్ళావిడ పరిగెత్తుకుంటూ వచ్చి–

"ఏవైందండీ?!" అడిగింది ఆందోళనగా.

"అదే, నా బండి తీసుకు వెళ్ళి యాక్సిడెంట్ చేశాడు!" చెప్పాడు మధు.

ఇంతలో నర్సు రావడం గమనించిన మధు ఆమెకి సైగ చేశాడు. ఆమె అర్థం అయినట్టు సరే అని తల ఊపింది.

రూమ్‌లోకి వచ్చి–"మిమ్మల్ని ఈ రోజే డిశ్చార్జ్ చేస్తారు..." అని శేఖర్‌తో చెప్పి వెళ్ళిపోయింది నర్సు.

"ఇప్పుడే వస్తాను..." అని తన భార్య నాగమణితో చెప్పి, నర్స్ వెనకాలే వెళ్ళి– "థాంక్ యు సిస్టర్! మీరు చేసిన సాయానికి ఏం కావాలో అడగండి చేస్తాను!" అన్నాడు మధు.

"ఇకనుండి మీరు నన్ను ఏవీ అడగక పోవడమే నాకు మీరు చేసే ఉపకారం!" చెప్పి అక్కడినుండి వెళ్ళిపోయిందామె.

'ఎంత మంచి మనసు... ఎంత గొప్ప హృదయం...' అనుకుంటూ అక్కడినుండి వచ్చేశాడు మధు.

రూమ్‌లోకి వస్తున్న మధుని చూసిన నాగమణి–

"రండి, నాకు మొత్తం అర్థం అయింది. మీరు ఇక ఈ జన్మలో బండి ముట్టుకోవద్దు!" చెప్పింది చీర కొంగుతో కళ్ళు ఒత్తుకుంటూ.

ఆశ్చర్యంగా చూస్తూ... "నీకెలా అసలు విషయం అర్థం అయింది? అన్నీ కరెక్ట్‌గానే చేసానుగా?" అయోమయంగా అడిగాడు మధు.

"మీ పాచిక నా దగ్గర పారదు... రూమ్ బయట మీ చెప్పులు చూసుకున్నారా... తెగిపోయాయి... రాపిడికి గుర్తైనట్టు కనిపిస్తున్నాయి. శేఖర్ అన్నయ్య చెప్పులు ఆ పక్కనే చక్కగా మెరుస్తున్నాయి. ఆ మాత్రం గ్రహించలేనా?! ఇక నుండి బండి అస్సలు ముట్టుకోవద్దు! బస్సు మీదే వెళ్ళండి..." ఆర్డర్ వేస్తున్నట్టుగా అంది. కాదు ఆర్డరే వేసింది!

దాంతో బిక్కచచ్చిపోయాడు మధు.

సరే అన్నట్టు బలవంతంగా తల ఊపాడు.


డిశ్చార్జ్ అయ్యాక... అతను జేబు తడుముకుంటే, బండి తాళాలు ఉన్నాయి కానీ పర్సు లేదు. వెంటనే సిస్టర్ దగ్గరకి వెళ్ళి–

"నా పర్సు..." గొణిగాడు...

ఆమె కాస్త చిరాగ్గా మొహం పెట్టి–

"ఇందాక మీకు ఏం కావాలో చెప్పండి అన్నప్పుడే చెప్పాను కదా, మీరు నన్ను ఏం అడగకపోవడమే నాకు మీరు చేసే ఉపకారం అని!" విసురుగా వెళ్ళిపోయిందామె.

"ఆ మాటకి అర్థం ఇదా?!" అంటూ ఈసారి పూర్తిగా బిక్కచచ్చిపోయాడు మధు.





# సరదా తీరింది

'అభిమన్యు',
9440204748

**ఆ కేసు ఫ్యామిలీ కోర్టుకి వచ్చింది.**

**"సావిత్రిగారూ! మీ ఆయన మీద మీ అభియోగం ఏమిటో కోర్టువారికి తెలియజేయండి..." అన్నారు లాయరుగారు.**

**సావిత్రి రెండు చేతులు జోడించి, దీనంగా ముఖం పెట్టి జడ్జిగారైన రంగారావు గారి వైపు తిరిగి ఇలా చెప్పింది.**

"అతగాడితో పెళ్ళయి పదిహేను సంవత్సరాలు అయ్యింది. మాకు ఇద్దరు పిల్లలు. పెళ్లి అయిన దగ్గర్నుండి చూస్తున్నాను. ఒక ముద్దూ లేదు, ముచ్చటా లేదు. సినిమాలూ, షికార్లూ లేవు... (ఆమె అలా అంటుంటే జడ్జిగారు చిన్నగా నవ్వుకున్నారు) ఉదయం లేచిన దగ్గర్నుండి ఆ వంటగదిలో మగ్గిపోతున్నాను. ఈయన గారికి వండి వార్చి ఇదిగో ఇలా అయిపోయాను...' (ప్చ్...' అని పెదవి విరిచారు జడ్జిగారు. 'చూడ్డానికి బాగానే ఉందిగా' అనుకున్నారు.) అతగాడు ఏమీ పట్టనట్లు ట్రిమ్‌గా తయారై ఆఫీసుకి వెళ్లిపోతారు. ఆఫీస్‌నుండి వచ్చి అదిగో ఆ 'ఇడియట్ బాక్స్' ముందు కూర్చుంటారు, టీపాయ్ మీద కాళ్ళు బార్లా చాపుకుని. సెలవు రోజులనాడైనా ఏదో పెళ్లాం కదా హెల్ప్ చేద్దామనే ఆలోచన లేదు సరికదా, ఫ్రెండ్స్‌తో కలిసి క్లబ్‌లకి, బారులకి వెళ్లి ఫుల్‌గా ఎంజాయ్ చేస్తారు. పిల్లల్ని అస్సలు పట్టించుకోరు. వాళ్ళు ఏం చదువుతున్నారో! ఏమిటో తెలియదు! ఏదైనా పని పడి స్కూల్‌కి వెళ్ళాల్సి వస్తే... మీటింగ్ ఉందని వెళ్లిపోతారు. ఏం? ఈయనగారు వెళ్ళకపోతే మీటింగ్ ఆగిపోతుందా!" అని కాస్సేపాగి గుండెలనిండా గాలి పీల్చుకుని...

ఎదురు బోనులో నిల్చున్న భర్త వైపు గుర్రుగా చూసింది.

"ఈమధ్య కొత్త రాగం పాడుతున్నారు. నేను అందంగా లేనంట, గుండ్రాయిలా ఉన్నానంట. పెళ్ళిచూపులకి వచ్చి, నన్ను చూసి నచ్చానని చెప్పి, బోల్డు కట్నకానుకలు తీసుకున్నాడండీ. ఈయనగారి పేరు నాగేశ్వరరావు. సినిమా యాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు అనుకుంటున్నాడేమో తైతక్కలాడడానికి.

జడ్జిగారు గెడ్డం కింద చెయ్యి పెట్టుకుని ఆమెనే చూస్తున్నారు ఆసక్తిగా.


అవసరం అయినప్పుడు 'బంగారం...బంగారం...' అని నా బుగ్గలు నిమిరి, నా నడుం గిల్లి ఆ కోరిక తీర్చుకుంటాడు దొంగ నా మొగుడు. ఈ మగాళ్ళంతా ఇంతే మాయమాటలు చెప్పి లొంగదీసుకుంటారు... దొంగ సచ్చినోళ్ళు!" అని భర్త వైపు చూసింది కోపంగా, గుర్రుగా.

జడ్జి కూడా మగాడు అనే విషయం విస్మరించింది సావిత్రి ఆవేశంలో!

"బంగారం...అని ప్రేమగా పిలుస్తాడు గాని, ఇంత బంగారం కూడా కొనలేదు పెళ్లి అయి ఇన్నేళ్ళు అయినా. ఇకపోతే చీరలు, పండుగకి, పబ్బానికి ముక్కుతూ, మూలుగుతూ కొంటాడు పిసినారి పిప్పి. అదైనా నేను అడగ్గా అడగ్గా... ఇలాంటి వ్యక్తితో ఇన్నాళ్ళూ ఎలా కాపురం చేసానో... పిచ్చిదాన్ని... జడ్జిగారు! దయతలచి నాకు విడాకులు ఇప్పించండి. అంతేకాదు మావాళ్ళు ఇచ్చిన కట్నం డబ్బులు, వడ్డీతో సహా ఇచ్చేట్టుగా చూడండి! ఈ పదిహేను సంవత్సరాలు నా అందాన్ని యవ్వనాన్ని ఎంజాయ్ చేసిన ఆ వ్యక్తి నుండి భారీగా నష్టపరిహారం వచ్చేట్టుగా తీర్పునివ్వండి..." అని సావిత్రి చేతులు జోడించింది.

జడ్జిగారికి ముచ్చెమటలు పట్టాయి.

కొంతసేపటి వరకూ మాట్లాడలేకపోయారు.




తర్వాత బోనులో నిల్చున్న నాగేశ్వరరావు వైపు చూసి– "ఏమయ్యా నాగేశ్వరరావు! నీ భార్య నీ మీద చేసిన ఫిర్యాదులు విన్నావ్ కదా!... నువ్వు చెప్పవలసింది ఏమైనా ఉందా?" అని అడిగారు.

నాగేశ్వరరావు చేతులు జోడించి, జడ్జిగారి వైపు చూసి–

"ఆర్యా!... ఆమె చెప్పినదాంట్లో వాస్తవాలు తక్కువ. పిల్లలకి స్నానాలు చేయించి, స్కూలుకి పంపిస్తే గాని కాఫీ ఇవ్వదు. మధ్యతరగతి వాణ్ని, ఉద్యోగానికి వెళ్ళకపోతే ఎలా గడుస్తుంది సార్... ఆఫీస్‌నుండి లేటుగా వస్తే సవాలక్ష ప్రశ్నలూ, అనుమానాలు. ఆఫీసునుండి వచ్చిన భర్తకి 'కాఫీ' గాని, 'టీ' గాని ఇద్దామనే ఆలోచన లేదు. ఆ టీవీ ముందు కూర్చుంటుంది. స్టవ్ మీది కుక్కర్

విజిల్స్ లెక్కపెట్టి ఆఫ్ చేయాలి. కూర మాడిపోకుండా చూడాలి. చారు, పాలు పొంగిపోకుండా చూడాలి. ఈవిడగారు టీవీ, పిల్లలేమో సెల్. మావాళ్ళు ఇంటికి వస్తే చిర్రుబుర్రులాడుతుంది. ఎక్కడా లేని నొప్పులు వచ్చేస్తాయి. అదే తనవాళ్ళు వస్తే నవ్వుతూ చకచకమని తిరుగుతుంది. అప్పుడు ఏ నొప్పులూ ఉండవు! మహా నటి!" అని కాసేపాగి...


"బజారుకు వెళ్లి కూరలు తెస్తే 'ఈ వంకాయలేంటి ఇలా ఉన్నాయ్? బెండకాయలు ముదిరిపోయాయి...టమాటాలు పచ్చిగా ఉన్నాయి...' అని తినేస్తుంది. 'ఆ మాత్రం ఎంచుకు రావడం తెలీదా!... ఏం మనిషివయ్యా! అని చీదరించుకుంటుంది. నిజానికి నాకు ఎంచుకోవడం రాదండీ. అలా ఎంచుకోవడం తెలిస్తే ఈ మహానటిని చేసుకోకపోదును.

జడ్జిగారు సావిత్రి వైపు చూసారు. ఆమె కుంపటి లోని చింతనిప్పులా నాగేశ్వరరావు వైపు చూస్తోంది.

"ఇంకా చెప్పాలంటే చాలా ఉన్నాయ్ సార్... నా సెల్ చెక్ చేస్తుంది! నేను ఎవరితో మాట్లాడినా ఆరాలు తీస్తుంది. చీరలు, చీరలు అంటుంది. బీరువా నిండా చీరలు. ఆ చీరలు కట్టదు. మసిగుడ్డ లాంటి నైటీలు వేసుకుని తిరుగుతుంది. ఆ వేషంలో చూస్తే మూడు వస్తుందా సార్! నేనేమైనా వయసులో ఉన్నానా సార్! ఈవిడగారితో నేను వేగలేను... దయచేసి విడాకులు మంజూరు చేయండి..." అని వేడుకున్నాడు నాగేశ్వరరావు.

ఇంతలో ఇద్దరు పిల్లలూ కోర్టు హాలులోకి ప్రవేశించారు. వారికి ఆరు, ఎనిమిది సంవత్సరాలు ఉంటాయి. వారు జడ్జిగారి ఎదురుగా ల్చుని– "జడ్జి తాతయ్యా! నమస్కారం!" అని నమస్కారం చేసారు.


జడ్జిగారు వాళ్ళ వైపు చూసి "ఎవరు మీరు? మీకేం కావాలి?" అని అడిగారు.



"నా పేరు దీప్తి. నా పేరు రవి. వీళ్ళు మా డాడీ, మమ్మీలు... మాకు ఈ మమ్మీ డాడీలు వద్దు. వేరే మమ్మీ డాడీలు కావాలి..." అని అన్నారు.

"ఎందుకు వద్దంటున్నారు? ఏమైంది మీకు?"


''తాతయ్యా! ఈ మమ్మీ, డాడీలు... ఎప్పుడూ గొడవపడు తూనే ఉంటారు. మమ్మల్ని ఎక్క డికీ తీసుకువెళ్ళరు. ఎప్పుడూ చదువు, చదువు అంటారు... అక్కడ స్కూల్‌లో టీచర్లు చెప్పింది వినాలి, ఇంటికి వచ్చాక హోమ్ వర్క్‌లు చేయాలి. స్కూల్ నుంచి రాగానే 'ఏం చెప్పారు? యూనిట్‌లో ఎన్ని మార్కులు వచ్చా య'ని అడుగుతారే గాని, కాసేపు ఆడుకుని రమ్మని అనరు. వారు చెప్పినట్లు వినకపోతే తిడతారు. ఒక్కోసారి కొడతారు. మా ఫ్రెండ్స్ వాళ్ళకి ఇలాంటివేవీ ఉండవట. వాళ్ళ మమ్మీ, డాడీలు దగ్గరికి తీసుకుని ముద్దు చేస్తారంట! మాకెందుకు తాతయ్యా ఈ బాధలు? మేము అందరి పిల్లల్లాంటివారమే కదా!... మరి ఈ మమ్మీ డాడీలు ఎందుకు ఇలా చేస్తున్నారు? అందుకే తాతయ్యా! మాకు ఈ మమ్మీడాడీలు వద్దు. మమ్మల్ని ప్రేమగా చూసుకునే మమ్మీ, డాడీలు కావాలి." అన్నారు.




"బాగుంది. మీకు విడాకులు కావాలి. మీ పిల్లలకి వేరే మమ్మీ డాడీలు కావాలి... చదువు కున్నారు మీరు... మీది ఆధిపత్యం పోరు! ఈ పోరు వలన మీకు ఒరిగేది ఏమీ లేదు. కేవలం అహాన్ని సంతృప్తి పరుచుకోవడమే. ఇలాంటి చిన్న చిన్న కారణాలకి విడాకులు అంటే అరవైశాతం మంది విడివిడిగానే బ్రత కాల్సి ఉంటుంది. పెద్దవాళ్ళు ఏరికోరి పెళ్ళిళ్ళు చేస్తారు. దేనికి మీరిలా చిన్న చిన్న గొడవలకి విడిపోవడానికా? ఆ పిల్లల్ని ఏం చేస్తారు? మీకు నెలరోజులు గడువిస్తున్నాను. బాగా ఆలోచించి ఒక నిర్ణయానికి రండి...వెళ్ళండి!" అని జడ్జిగారు సీరియస్‌గా అన్నారు.

నెలరోజుల తర్వాత నాగేశ్వరరావు, సావిత్రి కోర్టులో హాజరయ్యారు పిల్లలతో సహా.

"ఊ!...ఏం ఆలోచించుకున్నారు?" అడి గారు జడ్జిగారు.




"జడ్జిగారు! క్షమించండి...మాకు విడాకులు ఇప్పించండి." అని అడిగారు సావిత్రి, నాగే శ్వరరావు ఏకకంఠంతో.

జడ్జిగారు ఉలిక్కిపడ్డారు.

"సరే మీకు విడాకులు ఇప్పిస్తాను. మరి పిల్లల్ని ఏం చేద్దాం!?" అని అడిగారు.

"చెరో ఒకర్ని తీసుకుని పెంచుకుంటాం." అన్నారు ఇద్దరూ. వాళ్లు అలా అనేసరికి...

"మాకొద్దు మాకొద్దు ఈ మమ్మీ డాడీలు. మాకు కొత్త మమ్మీ డాడీలు కావాలి. లేదంటే ఏ హాస్టల్‌లోనైనా మమ్మల్ని జాయిన్ చేసే యండి." అని ఏడుపు మొదలుపెట్టారు పిల్లలు.

"దీనికి మీ సమాధానం ఏమిటి?" జడ్జిగారు అడిగారు.

ఎవరూ మాట్లాడలేదు.


అప్పుడు జడ్జిగారు 'నెలరోజుల తర్వాత రండి' అని వాయిదా వేసారు.

✦✦✦

నెలనెలా క్రమం తప్పకుండా నాగేశ్వరరావు, సావిత్రి కోర్టుకి వెళ్తున్నారు. వస్తున్నారు. అలా సంవత్సరం గడిచింది. వాళ్ళల్లో ఓపిక నశించి పోయింది... నీరసం వచ్చింది... చిట్టచివరికి భార్యాభర్తలు ఒక నిర్ణయానికి వచ్చారు.

"మాకు విడాకులు వద్దు. ఎప్పటిలానే కలసి మెలసి ఉంటాం... పిల్లల్ని బాగా చూసు కుంటాం." అని కోర్టువారికి విన్నవించు కున్నారు.

"శుభం!" అన్నారు జడ్జిగారు.




**ను**వ్వు వెల్లకిల పడుకొని ఆకాశం వైపు చూస్తూ ఉంటావు గగనంలో నక్షత్రాలు ఒక్కొక్కటి మాయమైపోతూ ఉంటాయి... నీ స్నేహితుడు ఒక్కొక్కరే రాలిపోతూ ఉంటారు... నిన్ను అరే! ఒరేయ్! అని పిలిచే వారి సంఖ్య క్రమక్రమంగా తగ్గిపోతూ ఉంటుంది.

దాహంతో దూరంగా ఎక్కడో ఒక కాకి అరుస్తూ ఉంటుంది... బయటకి రాలేని నిస్సహాయతతో నీ స్నేహితులు తమ ఇళ్లల్లో విశ్రాంతి తీసుకుంటూ ఉంటారు. ఎవరో వృద్ధులు నీకు అప్పుడప్పుడు ఫోన్ చేసి తన ఇంట్లో అవస్థలు చెప్పుకుంటూ ఉంటాడు. మీ అమూల్య అభిప్రాయాన్ని చెప్పడానికి ఒక శ్రోత దొరికిన సంతోషం నిన్ను తబ్బిబ్బు చేస్తుంది.

అర్ధరాత్రి ఏ కడుపు నొప్పితో నీకు మెలకువ వస్తుంది... నొప్పి భరించాలా? పక్క గదిలోని వారికి నిద్ర భంగం చేయాలా? అన్న ఆలోచనతోనే తెల్లవారుతుంది...

నువ్వు కొద్దిగా ఎక్కువ తిన్నా, అసలు తినకపోయినా మెడిసిన్ చదివిన డాక్టర్ లాగా నీ పిల్లలు నీకు సలహాలు ఇస్తుంటారు. పొద్దున్న లేచేసరికి అకస్మాత్తుగా ఏ జలుబో, కీళ్ల నొప్పులో ప్రారంభమవుతాయి. బాత్రూంలో పడటం, కాలు విరగడం, జ్ఞాపకశక్తి నశించటం, ఆసుపత్రికి వెళ్ళినప్పుడు డాక్టర్ చాలా క్యాజువల్‌గా నీకు 'క్యాన్సర్' అని చెప్పడం మొదలైనవి అన్నీ నీ జీవితంలో భాగమైపోతాయి.

వృద్ధప్యం పట్ల ఇది నా రియల్ ఎస్టేట్ దృక్పథం. ఇదే వృద్ధాప్యాన్ని తన స్వభావసిద్ధమైన హ్యూమర్‌తో మేలవించి రాశాడు బ్నిం! నిజమే కదా! అంతా మనం తీసుకోవడంలో ఉంటుంది. ముసలితనం గురించి ఇంత పాజిటివ్ పుస్తకం తెలుగులో ఇదే మొదటిది అని నేను భావిస్తున్నాను. మీరు కూడా నాతో ఏకీభవిస్తారని అనుకుంటున్నాను రచయితకి కంగ్రాట్యులేషన్స్.

**–యండమూరి వీరేంద్రనాథ్**

## సమీక్ష!

**మ**నం తరచుగా 'మేము పెద్దవాళ్ళమై పోయాము... మేమేం చేయగలం...'' అనే మాటలు వయసు పెరిగిన వాళ్ళ దగ్గర్నుంచి వింటుంటాం!... అయితే ఈ 'పెద్దవాళ్ళమైపోయామని దిగులు పడే వారికి ఓ మంచి టానిక్ **'బ్నిం'గారి ఈ 'ఓల్డర్ అండర్ స్టాండింగ్'** పుస్తకం!...

పుస్తకం టానిక్ ఏమిటండీ బాబూ... అని అనుకుంటున్నారు కదూ? శారీరక అవసరాల కోసం వాడే టానిక్ కాదండీ ఇది! ఓల్డ్ ఏజ్‌లో మనసుకి బలాన్నిచ్చే, సాంత్వననిచ్చే టానిక్ ఇది! అసలు ఇంతకీ ఈ పుస్తకంలో ఏముందీ? రచయిత ప్రశ్నించినట్లు అసలు ఓల్డేజికి వయస్సెంత?... ఎవరు నిర్ధారిస్తారు దీన్ని? మనం ఎప్పట్నుంచి పెద్దావాళ్ళమై పోయామని 'అన్ని' మూసేసుకుని కూర్చోవాలి?

ఈ భావజాలాన్ని మనలోకి రాకుండా మనమెప్పుడూ 'పదహారేళ్ళ వాళ్ళమే' అనే మైండ్ సెట్ కోసం ఇందులో 'పదహారు' కథలున్నాయి. ఒక కథ ధైర్యాన్నిస్తుంది... మరో కథ ఏం చేయాలో చెప్తుంది... ఇంకో కథ నిజమే కదా అని మన అభిప్రాయాల్ని పటా పంచలు చేస్తుంది. మొత్తం మీద 'ముసలితనం' శాపం కాదు... మన భావదారిద్ర్యం అని నచ్చ చెప్తూ సాగే ఈ 'ఓల్డర్ అండర్ స్టాండింగ్' పుస్తకం పెద్దవాళ్ళ దగ్గర తప్పనిసరిగా ఉండాల్సిన చేతి (కర్ర) పుస్తకం!

చాలామంది పత్రికల్లో పుస్తక సమీక్ష చదివి ఎవరైనా 'ఇలాగే' రాస్తార్లే అని ఒక గాఢమైన అభిప్రాయాన్ని ఏర్పరచుకుంటారు. అందుకే ఇందులోని ఒక చిన్న కథని 'శాంపిల్'గా ఇక్కడ ఇవ్వడం జరిగింది. ఈ పుస్తకం మీకు, మీ ఇంట్లో పెద్దవారికి... ముఖ్యంగా నలభై ఏళ్ళు దాటిన అందరికీ ఇది 'హ్యాండ్ బుక్ ఆఫ్ ఫ్యూచర్!'

ఇంతమంచి పుస్తకం అందించిన 'అక్షజ్ఞ' పబ్లికేషన్ వారికి అభినందనలు. మీకు ఈ పుస్తకం కావాలనుకుంటే **8341450673** నెంబరుకి ఫోన్ చేసి వివరాలు కనుక్కోండి!

**ఈ పుస్తకం ధర 125 రూపాయలు మాత్రమే!** **–భవానీరామ్**

### వయస్సు మళ్ళితే...

ఆడవాళ్లకి వాళ్ల ఆకర్షణ శక్తి మీద కొంత నమ్మకం ఎక్కువే ఉంటుంది. వారి అందం మీద 'మమ'కారం ఎక్కువ్వుండడం కారణం. మెనోపాజ్ లాంటి సహజమైన ఛేంజెస్, శారీరక మార్పులు తట్టుకునే శక్తి వాళ్లకి ఎక్కువుండదు.

అనవసరమైన కోపాలు, అలకలు, ఇంట్లో గందరగోళాలు జరుగుతూ ఉంటాయి. కొన్ని కాంప్లెక్స్‌లు ఇటూ అటూ అయి ఇరిటేషన్ అవుతూ వుంటారు. అలాంటప్పుడు కుటుంబ సభ్యులు... ముఖ్యంగా భర్త వాళ్ల భయాన్ని తగ్గిస్తే ఆమె కుటుంబాన్ని అందంగా పాలించ గలదు.

ఒక రకంగా చెప్పాలంటే యవ్వనంలో స్త్రీ ఆకర్షణీయంగా వుంటే... వయస్సు మళ్లిన స్త్రీ అందంగా ఉంటుంది. ఆ విషయం వాళ్లకి నచ్చజెప్పటం చాలా ముఖ్యం.

ఆ సమయంలో స్త్రీలని ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉంచడానికి జుట్టుకి రంగేసుకోమని

ప్రోత్సహించాలి. కళ్లద్దాలు కూడా మంచి ఫ్రేమ్ ఉన్నవే కొనాలి.

'జంటగా మార్నింగ్ వాక్ లేదా ఈవెనింగ్ వాక్ చేయాలనో, స్నేహితుల ఇళ్లకు తోడుగా తీసుకెళ్లాలని ఆవిడ కోరుకుంటుంది' అని ఒక మహిళా మండలిలో మా సరస్వతి ఉపన్యాసం దంచేసింది. చెప్పకుండా నాకు పాఠం చెప్పినట్టనిపించింది.

అన్నీ విన్నాక... నేను తనకి క్లాస్ పీకాను. ముఖ్యంగా ఎవరైనా ఏ వయసులోనూ కాలు జారకూడదు.

ముఖ్యంగా వార్ధక్యం దశలో బాత్రూంలో కాలుజారి తుంటిఎముక ఫ్రాక్చరవడం చాలాచోట్ల వింటూంటాం.

ఇంటి ఫ్లోరింగుని మొజాయికు, రిఫ్లెక్టివ్ గ్రనేట్ రాళ్లతో చేయిస్తున్నారు. విసవిసా నడుస్తూ వుంటే ఎంత ప్రమాదమో ఇద్దరం ఆలోచించాలి. ఇదివరకుట్లాగా బాత్రూం తలుపులు రెండు వైపుల నుంచీ ఓపెన్ చేస్కునేలా ఉండట్లేదు.

సబ్బుల మీద కాలేస్తాం... షాంపుల మీంచి జారిపడతాం. వీలైతే స్నానానికెళ్లేటపుడు తలుపు ముయ్యకపోవడం మంచిది. నా లెక్చర్లో ఆఖరి మాటకి 'ఆహా ఓహో' అని రియాక్టయింది కోపంగా.

అందుకే దూకుడు తగ్గించి నడిస్తే మంచిది అని నేనంటుంటే దూకుడుగా మాట్లాడద్దని సరస్వతి అంది.

పడి బాధపడేవారికి ఎంత ఇబ్బందో... వాళ్లకోసం బాధపడేవారికీ అంతే ఇబ్బంది ఉంటుంది.

అయినా డిగ్నిఫైడ్గా నడిస్తే మనకి ఎన్ని లాభాలో...!

✦✦✦

అప్పుడప్పుడు... తీర్థయాత్రలకెళ్లటం, దైవభక్తితోనే కానక్కర్లేదు- కొన్నాళ్లు ఇంటికీ... ఇంట్లో వాళ్లకి దూరంగా ఉంటే... మళ్లీ వచ్చాక.. మమతలు మరింతగా బలపడతాయి.

## ముసలితనమొచ్చేసిందే బాలా....



తమాషా అయిన విషయం ఏంటంటే... మన చిన్నప్పుడు ఎప్పుడు పెద్ద వాళ్ళం అయిపోతామా అని తహతలాడి పోయే వాళ్ళం-

ఆనపకాయ కాడలతో దొంగతనంగా సిగరెట్లు కాల్చడం, బొగ్గు మసితో మీసాలు పూసు కోవడం, తువ్వాళ్ళతో పంచికట్టుకోవడం.. ఇలా రకరకాలుగా.. పెద్దరికాన్ని నటించేవాళ్లం-

సరే ..తీరా పెద్దరికం వచ్చాక.. జుట్టుకు రంగు వేసుకోవడం.. పళ్ళసెట్టు పెట్టుకోవడం.. టీ షర్టు తొడుక్కోవడం.. ఇలా చిన్న వాళ్ళలా కనిపించే ప్రయత్నం చేస్తాం!

పరిణామక్రమంలో బాల్య, యౌవన, కౌమార, వార్ధక్య అన్ని అవస్థలు ఆస్వాదించాలి -

వార్ధక్యం వస్తోందంటే అదేదో భూతం వచ్చినట్టు భయపడకుండా.. దాన్ని కూడా ఎంత బాగా ఆస్వాదించవచ్చు.. అది ఈ పుస్తకం కంటెంట్.

బ్నిం గొప్పతనం ఏమిటంటే..

రచన చదువుతుంటే అది చదువుతున్నట్లు గాక... పక్కింట్లోంచి మాటలు వినిపిస్తున్నాయేమో అనుకునేటంత సహజంగా ఉంటుంది ఏ స్క్రిప్ట్ అయినా-

ఎన్నో రాశాడు... కొత్తగా ఇదిగో 'ఓల్డర్ అండర్ స్టాండింగ్'!

వార్ధక్యానికి అడ్జస్ట్ అవ్వాలి.

వార్ధక్యంలో ఉండే 'సొగసుల్ని' అందంగా రాసిన బ్నింకీ ,

ఈ పుస్తకాన్ని మనకు అందిస్తున్న అక్షజ్ఞ పబ్లికేషన్స్ కి... శుభం భూయాత్!

శివోహం

తనికెళ్ళ భరణి


నవ్వేందుకు ఈ ఫీట్లు... పాట్లు మీకెందుకు చెప్పండి?...

తెలుగులో వెలువడుతున్న ఏకైక హాస్య మాస పత్రిక

హాస్యానందం చందాదారులుగా చేరండి!

నవ్వే లక్షణం మీ సొంతం చేసుకోండి!

సంవత్సర చందా- రూ.300/-

2 సంవత్సరాల చందా- రూ.500/-

జీవిత చందా- రూ.5000/-

(జీవిత చందాదారులకు పత్రిక రిజిష్టర్ పోస్ట్‌లో పంపబడుతుంది)

మీ చందాని 9849630637 నెంబరుకు Google Pay Or PhonePe చేయండి!







మన తెలుగు కార్టూనిస్టుల వైభవాన్ని
పరిచయం చేస్తున్న శీర్షిక! 4

## ఎ.వి.ఎమ్.

విజయవాడలో 12.3.1947న జన్మించిన శ్రీ ఏవీఎమ్‌గారి అసలు పేరు ఆలపాటి వేంకట మోహనగుప్త. వీరి తల్లితండ్రులు ఆలపాటి కమలనాభరావు, దమయంతిగార్లు.

శ్రీ ఏవీఎమ్‌గారి చదువు విజయవాడలో సాగింది. మద్రాసులో లైన్ డ్రాయింగ్ కోర్సులో హయ్యర్‌గ్రేడ్ పాసయ్యారు.

వీరి గురువులు శ్రీనివాస్‌గారి దగ్గర చిత్రకళకి సంబంధించిన అనేక మెలకువలు నేర్చుకున్నారు. అలాగే జ్యోతిషం పట్ల ఆసక్తితో శ్రీ ఆర్.బంగారు సుబ్రమణియన్‌గారి వద్ద శిష్యరికం చేసి జ్యోతిషశాస్త్రం గురించి అధ్యయనం చేశారు. 7వ తరగతి చదివే సమయంలో శ్రీ వడ్డాది పాపయ్యగారి చందమామ టైటిల్ మీద హనుమంతుడు ఎగురుతున్న బొమ్మ చూసి మొట్టమొదటి చిత్రం గీసారు.

తర్వాత కాలంలో శ్రీ బాపుగారి కార్టూన్లు చూసి, అభిమానించి, కార్టూన్ రంగాన్ని ఎంచుకున్నారు. కార్టూన్లు వేయటం మొదలెట్టారు.

1965 నుంచి కార్టూన్లు వేస్తున్నారు. వీరి మొదటి కార్టూన్ యువ మాసపత్రికలో పబ్లిష్ అయినది. అన్ని తెలుగు వార, మాస పత్రికలలో, Caravan, News Track ఇంగ్లీషు పత్రికల్లో వీరి కార్టూన్లు అచ్చయ్యాయి.

కార్టూన్లు వేసే తొలి రోజుల్లో 'గుప్త' పేరుతో కార్టూన్లు వేసిన వీరు తర్వాత వ్యాపార రంగంలోకి వెళ్ళటం వలన 2 సంవత్సరాలు బ్రేక్ వచ్చింది.


తర్వాత మొదలెట్టిన కార్టూన్లు వీరి పేరులోని మొదటి మూడక్షరాలు AVM అనే సంతకంతో వేస్తున్నారు.


ఇప్పటికీ సమకాలీన అంశాలపై కార్టూన్లు వివిధ సోషల్ మీడియాల్లో పోస్ట్ చేస్తున్నారు.


క్రోక్విల్ అవార్డు, స్వాతి వారపత్రికలో బహుమతి వచ్చాయి. కళాసాగర్, కలిమిశ్రీ గార్లు, జయదేవ్ గారి సమక్షంలో వీరికి సన్మానం చేసారు. ఇంకా అనేకమంది అభిమానులు చాలా సన్మానాలు చేసారు.


శ్రీఏవీఎమ్‌గారి భార్య– రత్నప్రభావతి, సంతానం ఉమాశంకర్, కిరణ్ బాబు, కోడళ్ళు రాధిక, సుభాషిణి. మనవడు దర్శక్, మనవరాలు శ్రీనిధి.

వీరు ముమ్ముందు కూడా గొప్ప గొప్ప కార్టూన్లు వేయాలని హాస్యానందం మనసారా కోరుకుంటోంది.













సెల్ ఫోన్ లో వచ్చే పాత, కొత్త గేమ్స్ ఏవైనా ఇట్టే ఆడేస్తా అదే..నా కెపాసిటీ!!
సాఫ్ట్వేర్లు కోటాలో ఉద్యోగాలు
AVM



నువ్వు.. క్రికెట్ ఆటకి మా పర్మిషన్ వుండాలి!!
నన్ను కనేముందు నా పర్మిషన్.. తీసుకున్నారా!?
AVM



గణపతి ఉత్సవం
ఉత్సవాల్లో బాగా వెరైటీ చూపించవయ్యా అని చెప్పా! ఆర్గనైజర్లకి!!
AVM


బాబ్బాబూ.. పెళ్ళికి వెళ్తూ ఈ గొలుసు పక్కింటావిడ దగ్గర అరువు తీసుకున్నా... నన్నొదిలేయ్!
ఆవిడ.. వ్యాపారమే.. అది నీకు అరువు ఇవ్వడం... ఆనక..నన్ను..పంపడం...!!
AVM


మంత్రిగారూ! డబ్బు, భూములు, ఫ్యాక్టరీలు అనే కొలెస్ట్రాల్ ఎక్కువైపోయిందిట! అవి వదిలేయకపోతే 'శాశ్వత నిద్ర' వస్తుందని చెప్పమన్నారు!!
AVM


మీరు నాకు వేసిన ప్రశ్నా బ్రాండెడ్డా..కాదా!.. గూగుల్ లో వెతుకుతున్నా!!


ఈ రోజు టిఫిన్ ఏం తిన్నావూ అంటే పేపరు చూస్తావేంట్రా!?
ఈ రోజు పేపర్లో ఏ టిఫిన్ తయారు చేయడం రాశారో అదే చేస్తుంది వాళ్ళు రాయకపోతే ఆ రోజు పస్తే!!
AVM


మీరంతా నెట్ లో పాఠాలు డౌన్లోడ్ చేసుకుని చదవండి, ఎవరు ఎంత నెట్ ఉపయోగిస్తే..వారికి అంత పెద్ద రాంక్ వేస్తాం!!
AVM



# వంటింటి వాద్యాలు

మాధవి బైటారు, ఖతార్,
+97433952728

**రాత్రి అందరి భోజనాలు అయ్యాక గిన్నెలన్నీ శుభ్రంగా కడిగి బోర్లించి వంటిల్లు సర్దుకుని, పడుకోవడానికి వెళ్లింది ప్రమీల.**

**అప్పటివరకు సవ్వడి చేయకుండా ఒక మూల ఉన్న కత్తి వయ్యారంగా ముందుకొచ్చి మొదలు పెట్టింది.**

"చూసారా! మిత్రులారా, పొద్దున్న కాసేపు నేను కనిపించకపోతే ఎంత హడావిడి అయ్యిందో. సాంబార్ చేద్దామని అనుకుంది కదా ప్రమీల. కూరలన్నీ కడిగి తరుగుదామని నేనెక్కడున్నానా అని చూసే సరికి రోజూ ఆవిడ పెట్టె ప్లేస్‌లో బదులు, వాళ్ళ అత్తగారు నన్ను వేరే దగ్గర పెట్టేసరికి నా కోసం వెతుక్కుని ఎంత ఉక్కిరిబిక్కిరి అయ్యిందో... ఒక పక్కేమో భర్తకి బాక్స్ కట్టాలాయే... మరోపక్క పిల్లల్ని బడికి దింపాలాయే... ఎలాగోలా మొత్తానికి నేను కనిపించేసరికి ఊపిరి పీల్చుకుని వంట చేసిందనుకోండి. అసలు నేను లేకపోతే కూరలు వండుకోవడం అవుతుందా?... పళ్ళు కోసుకోవడం అవుతుందా?... నేనంటూ లేకపోతే ఈ మనుషులకి ఎప్పుడూ వట్టి అన్నం మెతుకులు, చారు నీళ్లేగా గతి!" అని ఈసడింపుగా అంది కత్తి.

ఆపై కొనసాగిస్తూ... "అసలు మన రేంజ్ ఏంటో తెలుసా మీకు? ఎక్కడైనా ఒక అందమైన అమ్మాయి కనిపించిందనుకోండి. వెంటనే ఏమంటారు? హా!... ఏమంటారు?... 'కత్తి లా ఉందిరా!' అనే కదా అంటారు. కానీ ఏ చట్రంలాగో, గరిటలాగో ఉందని అనరు కదా?" అంటూ కాలర్ ఎగరేస్తూ చెప్పింది కత్తి.

"పైగా నన్ను రెండు రకాలుగా వాడొచ్చు!" అని అనేసరికి...

"నిజమేనమ్మా! మేమైతే మంచికే పనికొస్తాం! తమరైతేనా..." అంటూ నర్మగర్భంగా నవ్వాయి మిగతావన్నీ.


"అలాగే ఏ పనసకాయో, అరటికాయో కోసే ముందు నీకు నూనె రాయకుండా కోస్తే అప్పుడు చూడాలి నీ అందం" అంటూ పగలబడి నవ్వుతూ... "అంతే కాదు నీ పదును తగ్గితే 'సచ్చినోడి ముక్కు కూడా తెగదు' అంటూ రాయి కేసి బరాబరామంటూ సాన పెడుతుంటే భలేగా ఉంటుందిలే!' అంటూ కిసుక్కున నవ్వాయి.

అవన్నీ వినగానే ఉక్రోషంతో ఉడుక్కుంది కత్తి.

"ఏమిటే మనవరాలా! ఇందాకట్నించి చూస్తున్నాను... ఓ తెగ గొప్పలు చెప్పేసుకుంటున్నావు. అందమైన అమ్మాయిలతో పోల్చేసుకుని! నేను లేకపోతే మనుషులకు చారునీళ్లే గతి అంటూ... నీకంటే ముందు ఈ కుటుంబంలోకి వచ్చినదాన్నినేను. ఈ ప్రమీల అత్తగారికి అత్త కూడా నన్నే వాడేది. ప్రమీల వచ్చాక నన్ను పక్కన పెట్టేసి నిన్ను వాడుతుంది!" అని మూతి తిప్పుతూ కత్తిపీట, కత్తితో చెపుతుండగా ఫోర్క్, కత్తిని కొంచెం పక్కకి లాగి చెవిలో– "హూ ఈజ్ షి ?" అని అడిగేసరికి...

"మా నాన్నమ్మ!" అని గుసగుసగా చెప్పింది కత్తి.

"ఆ... పిల్లలూ, ఈ మధ్య ఇక్కడ కొన్ని కొత్తమొహాలు కనిపిస్తున్నాయి కాబట్టి చెబుతున్నాను. శ్రద్ధగా వినండి... నన్ను కత్తిపీట అంటారు. ప్రమీల అత్తకి అత్త దగ్గర నుండి నేను ఈ ఇంట్లో ఉంటున్నాను. ఆ కాలంలో అందరూ నేల మీద కూర్చుని నాతో కూరలు తరిగేవారు. ఇప్పుడంటే కింద కూర్చోలేక కత్తులని వాడుతున్నారు. కింద కూర్చుని భోజనమే చెయ్యలేరు. ఇంక కూరలేం తరుగుతారు నా మొహం!... మాతో చిన్న చిన్న కూరగాయలతో పాటు పెద్ద పనసపళ్ళు , గుమ్మడిపళ్ళు కూడా కోసేవారు. 'కడవడంత గుమ్మడికాయ కత్తిపీటకు లోకువ' అంటు మాకు పెద్ద పీట వేశారు." అంటూ కత్తిపీట పూర్వం విషయాలు చెప్తుంటే...





"మన కత్తికి గొప్పలు చెప్పుకోవడం ఇక్కడి నుంచి వచ్చిందన్నమాట" అంటూ కత్తిపీటను చూస్తూ మిగతావన్ని ముసిముసి నవ్వులు నవ్వుకున్నాయి.

"సర్లేమ్మా కత్తిపీట! మీకంత చరిత్ర ఉండొచ్చు కాదనను కానీ, నేను కూడా అప్పట్నుండే ఉన్నాను కదా! రసం వేసుకోవాలన్నా,సాంబారు, కూర వడ్డించుకోవాలన్నా... నేనే కదా ఉండాలి! ఏ అట్లకాడతోనో, చట్రంతోనో వేసుకోరు కదా!

అసలు నేను లేకపోతే దోశెలు ఎలా వేస్తారు? పల్చగా, గుండ్రంగా ఎలా తిప్పుతారు?..." అంటూ నడుం మీద చెయ్యి వేసి ప్రశ్నించిందో గరిట.

"చాల్లేవమ్మ... నీ గొప్పలకేం గానీ నేను లేకపోతే నీతో వేసిన దోశలు ఎలా తీస్తారు? చపాతీలు ఎలా తిప్పుతూ కాలుస్తారు? వేపుళ్ళు ఎలా కలుపుతారు? అల్లరి చేసే పిల్లల్ని అదుపులో పెట్టడానికి నన్ను చూపించే బెదిరిస్తారు. అంతేకాక రోజూ ఆలస్యంగా ఇంటికొచ్చి... రోజుకో కొత్త కథ చెప్పే మొగుళ్ళకి నన్నే కదా కాల్చి వాత పెడతారు" అంటూ పళ్లికిలించిందో అట్లకాడ.

" ఆగండర్రా! ఇందాకటి నుంచి చూస్తున్నాను. ఎవరి గొప్పలు వాళ్ళు చెప్పుకుంటున్నారు. అసలు మీ అందరికంటే పెద్దదాన్ని... పెద్ద పెద్ద గిన్నెలో ఉండేదాన్ని! నన్నెలా మర్చిపోతారర్రా?...అన్నపూర్ణలు నాతో అన్నం మూడేసి, నాలుగేసిసార్లు వేస్తుంటే కంచం అంతా నిండిపోదూ...అయినా ఇప్పుడు అన్నీ నాజూకు తిళ్ళమ్మా... అన్నం తింటే బరువు పెరిగిపోతాం, అన్నం మానేయ్యాలి అంటూ డైటింగులు గానీ పూర్వం రోజుల్లో అయితే కంచం నిండుగా నాతో అన్నం కొసరి కొసరి వడ్డించే వారు.





కడుపునిండా సుష్టుగా తినండి నాయనా... అంటూ వద్దంటున్నా మళ్ళీ మళ్ళీ పెట్టేవారు. అయినా ఆ కాలం నాటి ప్రేమలు, ఆప్యాయతలు ఏవి?" అంటూ కళ్ళు తుడుచుకుని...


"ఏదో కంచంలో పడేశామా అని వాళ్ళు, ఏం తింటున్నామో ఏది తింటున్నామో తెలియకుండా టీవీలు, మొబైల్ చూస్తూ తినే వీళ్ళు... దొందుకి దొందు సరిపోయింది!..." అంది నిట్టూరుస్తూ అన్నం వడ్డించే హస్తం. గొంతు బొంగురుపోయి ఒక్క క్షణం ఆగి... "అయినా ఈ పిజ్జాలు... బర్గర్‌లు వచ్చాక మా వాడకమే బొత్తిగా తగ్గి పోయింది సుమీ!..." అంటూ మెటికలు విరిచింది ఆ హస్తం.

"ఆయ్! మీరు చెప్పేది నిజమేనండి హస్తం గారు! కడుపు చించుకుంటే కాళ్ళ మీద పడుతుందంటారు. నా బాధలు ఎవరికి చెప్పుకోను? కేలరీల పేరుతో నూనె పదార్థాలకు దూరమంటూ మైక్రోవేవ్‌లు, ఎయిర్ ఫ్రైయిర్‌లు వాడుతూ నన్ను బొత్తిగా లెక్క సెయ్యడం లేదు!" అంటూ ఉన్న కన్నాల నుండి బొటబొట కన్నీళ్లు కార్చింది చట్రం.

"కానీ నాకూ ఓ స్పెషాలిటీ ఉందండోయ్!



## నవ్వే ఆనందం




పండగలప్పుడు, పిండొంటలు వండేటప్పుడు నేను లేకపోతే పని ఎట్టా జరుగుతుందండీ?... బూరెలు, గారెలు, అరిసెలు, వేడి వేడి పకోడీలు మూకుడులో నుండి ఎట్టా తీస్తారు?... ఎలా నూనెనంతటిని దేవుతారు? అందరికీ ఇష్టమైన లడ్డూలకి బూందీ... కారం బూందీ... ఎట్టా దూస్తారు?" అని చురచుర చూస్తూ అందా చట్రం.


"ఓసోస్ ఆగండే!... ఇందాకట్నించి సూత్తన్నాను. ఓ తెగ గొప్పలు సెప్పేసుకుంటున్నారు. మీ అందరి ఊసులకేం గాని నా గోడు కూడా ఇనండి. గతంలో గాజులు గలగలలాడిస్తూ ఆడంగులు మమ్మల్ని చల్లకుండలో పెట్టి... తిప్పుతూ ఉంటే చెవులకి ఎంత వినసొంపుగా ఉండేదో, గోపికలకి కూడా నేనంటే ఎంతిట్టమో?!" అంటూ తన్మయత్వంలోకి వెళ్ళి మళ్ళీ అంతలోనే ... "ఈ మద్దన చల్ల, నెయ్యిలు పాకెట్‌లో రావడంతో చల్లా చిలకడం లేదూ... ఎన్నా తీయడం లేదు! అందుకే మమ్మల్ని అందరూ ఒగ్గేసినారు!" వాఁ...వాఁ... అంటూ కిందపడి దొర్లుతూ వాపోయింది మజ్జిగ కవ్వం.

ఇంతలో అందరి కంటే చిన్నగా, బుజ్జిగా ఉండి గునగునమని నడుచుకుంటూ... ముందుకు వచ్చి– "అసలు నాకో విషయం చెప్పండి పెద్దలూ!... చెంచా అనబడే నేను లేకపోతే పచ్చళ్లు ఎలా వడ్డించుకుంటారు?... పాయసాలు, హల్వాలు, రస్‌మలైలు ఎలా తింటారు?" అంటూ బుంగమూతి పెట్టింది బుజ్జి చెంచా.

ఇంతలో గరిట, అట్లకాడ చెవిలో ఏదో చెప్పడం చూసి– "ఆఁ! ఆఁ... అర్థమయ్యింది మీరేం చెప్పుకుంటున్నారో... నా గురించే కదా! ఏ వ్యక్తిత్వం లేకుండా ఎవరో ఒకరి వెనకాల తిరుగుతూ పబ్బం గడుపుకునే వాళ్ళని చెంచా గాడు అని మాతో హీనంగా పోలుస్తున్నా ఏమి అనకుండా ఊరుకున్న మా తాతల్ని అనాలి అసలు!" అంటూ పళ్ళు పట పటా కొరికి పైకి చూస్తూ అందా చెంచా.

"అరె భాయ్! ఎందుకలా పరేషాన్ అవుతావ్! నువ్వు నేను దోస్తులం కదా! నిన్ను నన్ను రెస్టారెంట్స్‌లో పక్కపక్కనే పెడతారు....నేను లేకపోతే నూడిల్స్ ఎలా తింటారు? అయినా చేత్తో తింటే ఏం స్టయిల్‌గా ఉంటాది?...నేను లేకపోతే చాలామంది నూడిల్స్ అస్సలు తినలేరు తెలుసా?..." అంటూ ఫోజు కొట్టిందో ఫోర్క్.

"అసలు మీ అందరూ వేరు... నేను వేరు! నా రూటే సెపరేటు!..." అంటూ రజనీకాంత్ స్టయిల్‌లో అని– "అసలు మా వల్లే కదా కార్టూనిస్టులు... ప్రముఖ కార్టూనిస్టులు అయ్యారు!... 'గయ్యాళి పెళ్ళాం–అమాయక మొగుడు'... కార్టూన్స్‌లో ఒక చెయ్యి నడుం మీద ఇంకో చేతిలో చపాతీ కర్రతో పెళ్ళాం, బొప్పి కట్టిన బట్టతల నిమురుకుంటూ మొగుడు కార్టూన్స్‌ని



అందరూ మర్చిపోయారా?" అంటూ చురుకుగా ప్రశ్నిం చింది చపాతీ కర్ర.

"ఇందరు ఇన్ని చెప్తున్నారు కదా...మీలో ఎవరికైనా, పోనిలే పాపం! తన గురించి కూడా ఓ నాలుగు ముక్కలు చెప్పుదాం అని అనిపిం చడం లేదా?" అని... ఓ రెండు నిమిషాలు వెయిట్ చేసి-

"సరే, మీరెవరు చెప్పరా?... ఐతే నా గురించి నేనే చెప్పు కుంటాను!" అంటూ భుజాలెగరేసి చెప్పడం మొదలు పెట్టింది వడకట్ట వయ్యారి.

"ఈ కాలంలో అందరికీ... పళ్ళు కూడా తోమకముందే కావాలి టీ! అది టైమ్‌కి పడక పోతే పెరుగుతుంది బిపి. వేడి వేడిగా పడితేనే మొదలవుతుంది బండి! ఎన్నిసార్లు ఇచ్చినా కళ్ళు మూసు కొని తాగేయడం ఈ రోజుల్లో పరిపాటి!" అంటూ కవితాత్మకంగా చెప్తూ...


"ఇంట్లో ఉంటాం... టీ షాప్‌లో ఉంటాం... ఆడా ఉంటాం... ఈడా ఉంటాం... అన్ని సైజ్‌ల్లో ఉంటాం!... ప్లాస్టిక్‌లో ఉంటాం... స్టీల్‌లో ఉంటాం..." అంటూ సినిమా స్టయిల్‌లో డాన్సు చేస్తూ చెప్పింది.

"ఇంతకీ నేను చెప్పొచ్చేదేమిటంటే పొద్దు పొద్దున్న నేను లేక పోయినా, టీ లేకపోయినా ఇంట్లో ప్రళయాలే... దీన్ని బట్టి అర్థం చేసుకోవాల్సింది ఏమిటంటే నా తర్వాతే మీరందరు!" వెక్కిరిస్తూ అంది ఫిల్టర్ అనబడే వడకట్ట.

"అవున్లే... మొన్నా మధ్య పూరీలు వేయించగా రంగు మారిపోయిన వేడి వేడి నూనెను ఫిల్టర్ చేద్దామని నీ ప్లాస్టిక్ రూపంలో వడకట్ట దానికి ప్రయత్నించిది కదా?... ఇప్పుడిప్పుడే వంట నేర్చుకుంటున్న ఓ అమాయకురాలు.

అప్పుడా వేడి వేడి నూనె పడగానే తమరి పరి స్థితి ఏమయ్యిందో మాకు ఇప్పటికీ గుర్తే!" అంటూ ఆ దృశ్యం గుర్తు తెచ్చుకుని పక పక నవ్వసాగాయి మిగతావి.

"ఇక చాలు... ఆపండి! ఇందాకటి నుండి ఎవరి గొప్పలు వాళ్ళు చెప్పుకుంటుంటే వినలేక చస్తున్నాం! తెల్లవారుతుంది... మళ్ళీ డ్యూటీ ఎక్కాలి! వి నీడ్ టు గెట్ బ్యాక్ టు అవర్ డ్యూటీ...ఇక ఎక్కడి దొంగలు అక్కడే గప్ చుప్ సాంబార్ బుడ్డి!" అరిచాయి




ఈ మధ్యే వంటింట్లో జాయిన్ అయిన విదేశాల చాప్‌స్టిక్స్.

వాటి అరుపుల్ని విని మిగతావన్ని అవాక్కయ్యి!

"అంతేలేమ్మా!... 'ముందు వచ్చిన చెవులు కంటే వెనకొచ్చిన కొమ్ములు వాడి' అన్నట్టు నిన్నగాక మొన్న వచ్చిన మీరూ మాకు చెప్తున్నారు!" అని సణుక్కున్నాయి ఎప్పట్నుంచో వంటగదిని ఏలుతున్న సభ్యులు!



Life member scheme

# అప్పులోబి!

దినవహి సత్యవతి
9790752180.

**అప్పారావు సీదా సాదా వ్యక్తి. భార్య శాంత పేరుకి తగ్గ ఇల్లాలు. పెళ్ళి చూపుల్లో, అమ్మాయి అంతగా చదువుకోక పోయినా, కనుముక్కు తీరు బాగుందని, పైసా కట్నం లేకుండా పెళ్ళి చేసుకున్నాడు శాంతని.**

**భార్యకు ఏ లోటూ రాకుండా చూసుకుంటున్నాడు అప్పారావు. ఇంట్లో శాంత కోసం అన్ని సౌకర్యాలూ ఏర్పరిచాడు.**

**తను ఉద్యోగానికి వెళ్ళిపోతే తోచదని, శాంతకి కాలక్షేపం కోసం ఇంట్లో లాండ్ లైన్ ఫోన్ కూడా అమర్చాడు... సెల్ ఫోన్ ద్వేషి అప్పారావు!**

జీతమంతా తెచ్చి భార్య చేతికే ఇచ్చేవాడు. శాంత కూడా ఎప్పటి కప్పుడు ఇంటి ఖర్చంతా, ఏ నెలకానెల భర్తకి అణా పైసలతో సహా, లెక్క చెప్పేది, ఇంటి నిర్వహణలో దిట్టైన శాంత.

పెళ్ళైన ఆర్నెల్లు అంతా బాగానే జరిగింది.

అయితే ఆ తరువాత నుంచీ, ఎప్పటిలాగా, భార్య జమా లెక్కలు చెప్పక పోవడం అప్పారావు గమనించాడు.

'పోనీలే పాపం లెక్కలు చెప్పకపోతేనేమి జాగ్రత్త పరురాలే... నేనూ కొంత చూసీ చూడనట్లు ఉంటే ఇల్లు ప్రశాంతంగా ఉంటుంది. ఒకవేళ అడిగాననుకో తన మీద నమ్మకం లేదని బాధ పడుతుందేమో' అనుకుని ఆ విషయంలో తనకుతానే కొంత వెసులుబాటు ఇచ్చుకున్నాడు.

అయితే ఆ క్షణాన అదే తన కొంప ముంచబోతుందని గ్రహించలేక పోయాడు పాపం అప్పారావు!

మరో మూణ్ణెల్లు గడిచాక ఉన్నట్లుండి అదే పనిగా ఫోన్లు రావడం మొదలైంది.

ఒకటి రెండు సార్లు శాంత ఎత్తి 'రాంగ్ నంబరు' అని పెట్టేయడం విన్నాడు.

"ఎవరు శాంతా?" అని అడిగాడు.

"ఆ ఎవరో మనం వాడికేదో అప్పున్నామట తీర్చమంటున్నాడు!" అంటూ బదులిచ్చింది.

"మనం అప్పు చేయడమేమిటీ? వాళ్ళకేమైనా మతి భ్రమించిందా?" నవ్వుతూ అన్నాడు.

"అదే కదా ఈ మధ్య ఇలాంటి పోరంబోకు కాల్స్ ఎక్కువవుతున్నాయి!" తానూ నవ్వేసి ఆ విషయం పొడిగించక వదిలేసింది.

ఆ మర్నాడు అప్పారావుకి అనుకోకుండా ఆఫీసు పనిమీద పొరుగూరు వెళ్ళాల్సి వచ్చింది.

భర్త వెళ్ళిన మర్నాడు, అతనికి ట్రంకాల్ చేసి, "ఎందుకో అమ్మని చూడాలని అనిపిస్తోంది, కొద్ది రోజులు పుట్టింట్లో ఉండి వస్తాను!" చెప్పింది శాంత.

"నేను సాయంత్రం వచ్చేస్తాను. ఆ తరువాత వెళుదువుగాని..." అని అప్పారావు ఎంత చెప్పినా వినకుండా అప్పటికప్పుడే ప్రయాణమై వెళ్ళిపోయింది!

'ఎప్పుడూ నేను కూడా వెళ్ళి దింపితేనే కానీ ఒప్పుకోని శాంత ఇదేమిటీ ఇలా హఠాత్తుగా ప్రయాణమైంది? ఏమై ఉంటుంది చెప్మా?!' అనుకున్నాడు.

భార్య వింత పోకడ అప్పారావుని కించిత్ ఆశ్చర్యంలో ముంచినా 'ఈ మధ్య ఎందుకో అదో రకంగా దిగులుగా ఉంటోంది అనుకున్నాను... ఇందుకేనేమో! పాపం పుట్టింటి మీద గుబులు మళ్ళిందేమో! కొన్నాళ్ళు ఉండి వస్తే కాస్త శాంతకీ మనసు బాగుంటుంది...' అని సరి పెట్టుకున్నాడు అప్పారావు, ఎప్పటిలాగే!


శాంతకి చెప్పినట్లే అప్పారావు టూర్ నుంచి అదే రోజు రాత్రికి తిరిగి వచ్చాడు.

ఆ మర్నాడు ఆదివారం. కావలసిన వాళ్ళు అందరూ ఫోన్‌లు చేసే రోజు.

ఉదయమే లేచి స్వయంగా కాఫీ కలుపుకుని త్రాగుతూ పేపరు చూస్తున్నాడు.

ఇంతలో ఫోన్ మ్రోగింది.

భార్య నుంచి అయి ఉంటుందని... వెంటనే



ఎత్తి– "హలో శాంతా ఎలా ఉన్నావు? వెళ్ళ..." అని ఇంకా మాట్లాడు తుండగానే... "ఎవడ్రా నువ్వు?..." అవతలినుంచి హెచ్చు స్థాయిలో హుంకరింపు వినిపించింది.

"ఇదిగో మాటలు జాగ్రత్తగా రానీ! నేనెవరో చెప్పేముందు అసలు నువ్వెవరో చెప్పి తగలడు!" విసుక్కున్నాడు అప్పారావు.

"నేనెవర్నా! నీ మొగుడ్ని. లక్ష రూపాయలు అప్పు చేసింది చాలక నన్నే దబాయిస్తావా! ముందు నా అప్పు అణా పైసల్తో సహా తీర్చు. లేదంటే ఎలా నీ చేత డబ్బు కక్కించాలో నాకు బాగా తెల్సు!" అవతలి స్వరంలో అంతకంతకూ స్థాయి హెచ్చడం గమనించాడు అప్పారావు.

మనసులో ఏమూలో చిన్నగా భయం మొదలైంది.

అయినా అది మాటల్లో కనబడనీయకుండా డాంబికంగా– "ఏం మాట్లాడుతున్నావురా అసలు? నేనేమిటీ అప్పు చేయడమేమిటీ! నీకేమైనా మతి పోయిందా? మళ్ళీ ఇంకోసారి ఫోన్ చేసావంటే పోలీసులకి చెప్తాను!" అదే స్థాయిలో గర్జించాడు.

"పోలీసులకి చెప్తావా? ఏం బెదిరిస్తున్నావా? ఇదిగో ఇప్పుడు చెప్తున్నా విను! ఇంకో రెండురోజుల్లో నా అప్పు అణాపైసల్తో సహా తీర్చక పోయావో... నీ అంతు చూస్తాను!" ఠపీమని ఫోన్ పెట్టేసిన శబ్దం.

ఏమి జరుగుతోందో అర్థం కాక జుత్తు పీక్కున్నాడు అప్పారావు.

ఇంతలో మళ్ళీ ఫోన్ మ్రోగింది. ఉలిక్కిపడి ఫోన్ కేసి చూసాడే కానీ ఎత్తాలంటే కాళ్ళు చేతులూ వణకడం మొదలెట్టాయి.

ఫోన్ అవిరామంగా మోగుతూనే ఉంది.

గుండె దిటవు చేసుకుని నెమ్మదిగా ఎత్తాడు.

"ఏమండీ నేను!" శాంత గొంతు విని తేలికగా ఊపిరి పీల్చుకుని... గుక్క తిప్పుకోకుండా జరిగిన ఉదంతం అంతా శాంతకి చెప్పి... "వాడెవడో అంతు చూస్తానంటున్నాడే..." భోరుమన్నాడు.

"ఏమండీ ఎందుకొచ్చిన గొడవ కానీ వాడి అప్పు ఆ లక్ష రూపాయలూ తీర్చేస్తే పోలా..." నెమ్మదిగా అంది.

"ఏమిటే!? అసలు చెయని అప్పు నేనెందుకు తీర్చాలే! వాడితో పాటు నీకూ మతి పోయిందా?" అరిచాడు.

"అది కాదండీ... వాడు అంటున్నది నిజమే. అప్పు తీసుకున్నాము కదా! "

"ఎప్పుడే సరిగ్గ చెప్పి చావు!" కసిరాడు.

"అదీ...అదీ..." నీళ్ళు నములుతూ చావు కబురు చల్లగా చెప్పింది.

అంతే! ఒక్కసారి వెయ్యి వోల్టుల షాక్ తగిలినట్లై ఫోన్ చేతిలోంచి జారి బల్ల మీద పడింది.

భయంతో మిడిగుడ్లు వేసుకుని ఫోన్ వైపు వెర్రి చూపులు చూస్తూ నిలబడిపోయాడు...

ఎదురుగా ఫోనూ అందులో హలో హలో అంటున్న భార్య కంఠమూ ఏకమై పెను భూతంలా తనని కబళిస్తున్నట్లైంది అప్పారావుకి!

ఇంతకీ శాంత చెప్పినదేమంటే...

అన్ని సద్గుణాలూ ఉన్న శాంతకి (తండ్రి నుంచి సంక్రమించిన, తండ్రి ఆస్తంతా హారతి కర్పూరం చేసిన) ఒకే ఒక బలహీనత, పేకాట!


శాంత వ్యసనం తెలిసి వచ్చిన సంబంధం వచ్చినట్లే తిరిగి వెళ్ళి పోతుంటే... అప్పారావుతో పెళ్ళి చూపులప్పుడు, ఆ విషయం అప్పా రావుకి తెలియకుండా జాగ్రత్త పడ్డారు ఆమె పుట్టింటి వాళ్ళతో సహా అందరూ అంటే... అందరూ మధ్యవర్తితో సహా!

పెళ్ళైన ఆర్నెల్ల పాటు భర్త ఇచ్చిన దాంట్లో దాచిపెట్టి, చుట్టు ప్రక్కల పేకాట ఆడే ఆడంగులతో పరిచయం చేసుకుని... భర్త ఆఫీసుకి వెళ్ళాక పేకాట పారాయణంలో మునిగేది. ఆ విషయం భర్తకి తెలియకుండా తెలివిగా దాచడంలో సఫలమైంది కూడా!


చేతిలో డబ్బు అయిపోయాక, ఆ ఆడంగుల సహాయంతోనే అప్పు చేసి, ఓ లక్ష మొత్తం, పేకాటలో ఓడిపోయింది సదరు శాంత.


తీరా అప్పు తీర్చాల్సి వచ్చేసరికి భర్తకి చెప్పడానికి భయపడి గప్ చిప్‌గా తాను పుట్టింటికి జారుకుంది....


అప్పారావుని అప్పుల ఊబిలో తోసేసి!





# వనభోజనాలు


వనభోజనాల్లో మాంసాహారం ఉన్నదంటే వెళ్ళాం కదా!
వెనక్కి తిరిగి చూడండి..... ఎవరొచ్చారో—


మేం ఉంటున్న తోటలో రేపు వనభోజనాలు
జరుగుతున్నాయి...మీరంతా తప్పకరావాలి...అల్లుడుగారు!!


మనం వెళ్తున్న వనభోజనాల్లో తనకి నచ్చిన
అమ్మాయి కనిపిస్తే కట్టేస్తాడటండీ —


ఛ..ఛ... ఇక్కడ వెజ్...ప్రక్కతోటలో
ఎంచక్కా నాన్‌వెజ్...పోదాం పద మమ్మీ!!




## కుక్క కరిచిన మనిషి

**తర్కారావు ప్రింటింగు ప్రెస్సు ఓనరు. జీతం పెంచమని అతని కింద పనిచేసే సుబ్బారావు ఎప్పుడొచ్చినా... అతనికి ఓ కథ చెప్పి... దాని ముగింపు చెప్తే జీతం పెంచుతానంటుంటాడు. ఇప్పుడు కూడా ఓ కథ చెప్పడం ప్రారంభించడంతో... సుబ్బారావు వినసాగాడు-**

తర్కారావ్ కాస్త గొంతు సవరించుకుని...

"ఓ సారి శేఖరం, తన స్నేహితుడు అప్పారావ్‌ని కుక్క కరిచిందని తెల్సి పరామర్శించడానికి వాళ్ళ ఇంటికి వెళ్ళడానికి గాను తయారవుతున్నాడు.

అది చూసిన వాళ్ళావిడ, వేగంగా పరుగెత్తుకు వచ్చి- "అతను కుక్క కరిచినప్పటి నుండీ విచిత్రంగా ప్రవర్తిస్తున్నాడని వాళ్ళ ఆవిడ చెప్పింది" అంది.



ఆ మాటలు విన్న శేఖరం, "అదేం అయి ఉండదులే.పుకారయి ఉంటుంది.అయినా వాడు కరిచిన వెంటనే యాంటీ రేబిస్ ఇంజక్షన్ల కోర్సు మొత్తం తీసుకున్నానని నాతో ఫోన్లో చెప్పాడు...వెళ్తాను!" అంటూ ముందుకు నడిచేసాడు.

అతను అప్పారావ్ ఇంటి ముందు బండి ఆపీ ఆపగానే... అప్పారావ్ భార్య కాస్త పెద్ద నోరుతో- "పదండి డాక్టర్ దగ్గరకి! ఇది ఆ కుక్క కరిచిన ప్రభావంతోనే అని నాకు అనుమానంగా ఉంది!" అంటూ అరుస్తోంది. ఆ అరుపులు వింటూనే గుమ్మంలోకి వెళ్ళి నిలబడ్డాడు.

శేఖరాన్ని చూసిన అప్పారావ్ భార్య రమణి, చటుక్కున అరవడం ఆపేసి... "రా అన్నయ్యా! రా...వదిన రాలేదా?" అంటూ చిన్న బలవంతపు నవ్వు నవ్వింది.

"లేదమ్మా! ఇంట్లో పనులతో కాస్త బిజీగా ఉండటంతో రాలేకపోయింది." అని ఓ క్షణం ఆగి... "అవునమ్మా! ఏవిటి ఎప్పుడూ లేనిది అలా అయాసం వచ్చేలా అరుస్తున్నావ్?" అడిగాడు ఆశ్చర్యంగా.

ఆ మాటలకి రమణి- "ఏం చెప్పమంటావ్ అన్నయ్యా! కుక్క కరిచినప్పటి నుండీ ఈయనలో కొంత అయోమయ ధోరణి కన్పిస్తోంది నాకు. అందుకే మళ్ళీ డాక్టర్‌గారి దగ్గరకి వెళ్దాం అంటే వినట్లేదు!" దేభ్యపు మొహంతో చెప్పిందామె.

ఆ మాటలు విన్న శేఖరం, ఓ క్షణం ఆలోచించి... "అలా అని ఎలా చెప్పగలవమ్మా?" అంటూ ప్రశ్నించాడు.

"మొదట చిన్నచిన్నవి నేనూ పట్టించుకోలేదన్నయ్యా. కానీ నిన్న మా కాలనీలో కొత్తగా కట్టిన వేంకటేశ్వరస్వామి గుడికి వెళ్ళారు. అక్కడి వరకూ వెళ్ళి, ఏదో బోర్డు చదివి, ఉచితంగా పంచుతున్న కేజీ లడ్డూ ప్రసాదం తేకుండా వచ్చేసారు. ఎందుకు తేలేదండీ అని అడిగితే, ఓ తింగరి కారణం చెప్పారు... అందుకే నా అనుమానం బలపడిందన్నయ్యా!" అంటూ నెత్తి నోరు కొట్టుకుంది.

"ఇప్పుడు చెప్పు సుబ్బారావ్! అతను చదివిన ఆ బోర్డు ఏవిటీ, అతను చెప్పిన ఆ తింగరి సమాధానం ఏమై ఉంటుంది?" అడిగాడు తర్కారావ్.

"ఏవుంది సార్ సింపుల్! అతను షుగర్ పేషంట్ అయుంటాడు. అందుకే తీసుకు రాలేదని సమాధానం చెప్పి ఉంటాడు. అంతేనా సార్?" చెప్పాడు నమ్మకంగా.

"కాదు తమరి బొంద! ఆమె ఎందుకు తేలేదండీ అని అడిగితే, అపరిచితులు పెట్టే తినుబండారాలు తీసుకోకండీ అని అక్కడ ఉన్న ఒక ప్రకటన బోర్డు చూసి తీసుకోలేదని అప్పారావ్ చెప్పడంతో, అతని భార్య ఇది కుక్క కరిచిన ప్రభావమే అయింటుందనే నమ్మకం ఇంకా బలపడింది. నువ్వు చెప్పలేక పోయావు కనుక ఈసారి కూడా నీ జీతం పెంచడం జరగదు!" అని తర్కారావు చెప్పగానే...

"మీ తర్కం మీదే కానీ నా తరపు అర్థం చేసుకోరు కదా!" అనుకుంటూ అక్కడ్నుంచి వెళ్ళిపోయాడు సుబ్బారావ్.

# గురివింద గింజ

డా. కొండపల్లి రామారావు
99852 44448

**"మన అంట్ల వెధవ ఉన్నాడా కొంపలో?" బయటనుంచి అప్పుడే వచ్చి కాళ్ల చెప్పులు విడుస్తూ భార్యను ప్రశ్నించాడు నరసింహం.**

**'ఎవడా అంట్ల వెధవ?' అన్నట్టు చూసింది శాంత, అతని వైపు.**

**"ఇంకెవరు? ఇంటికి పట్టిన జ్యేష్టాదేవి. మన జ్యేష్టుడు." ఆమె మౌనంగా వేసిన ప్రశ్నకు జవాబిచ్చాడు నరసింహం.**

**'ఓహో! పెద్ద కొడుకు గురించన్నమాట' అనుకొని– "ఏదో ఇంటర్వ్యూకి తయారు కావాలట. స్నేహితుడింటికి వెళ్ళాడు." నెమ్మదిగా సమాధానమిచ్చిందావిడ.**

"ఇంటర్వ్యూనా వాడి బొందా! ఎక్కడో చచ్చిన శవం మీద పేలాలు ఏరుకోవటానికి వెళ్ళుంటాడు. పనికిమాలిన వెధవ!" మొహం మటమట లాడిస్తూ అన్నాడు నరసింహం.

"ఎందుకు వాడిని అలా తిడతారు? వాడేం చేశాడని?!" చిన్నగా సణిగింది శాంత.

చెవుడున్నా...వినపడకూడనివన్నీ వినబడే నరసింహానికి భార్య సణుగుడు బాగానే వినబడింది.

"ఎందుకా? డిగ్రీ పూర్తయి ఏడాది అయింది చవట మొహానికి. ఇంతవరకూ ఒక చిన్న ఉద్యోగం కూడా సంపాదించుకోలేకపోయాడు చచ్చు వెధవ!"

"ప్రయత్నిస్తున్నాడుగా! వాడు మటుకు..." ఏదో చెప్ప బోయింది శాంత.

ఆమె మాటలకు మధ్యలోనే అడ్డు తగిలాడు నరసింహం.

"ఆ! ఆ! ప్రయత్నిస్తున్నాడు లే పింజారి పీనుగ! ఆ ప్రయత్నమేదో సరిగా చేసి ఏడుస్తేగా బేవార్సు దద్దమ్మ! తండ్రిని సంపాదిస్తున్నానుగా... అందుకే ఏమీ పట్టడం లేదు... దరిద్రపుగొట్టు వెధవకి."

ఇక ఏం మాట్లాడినా లాభం లేదనుకొని... లోపలికి వెళ్ళబోతున్న శాంతను మళ్లీ అడ్డగించాడు నరసింహం.

"ఏం చేసి చచ్చావ్ ఈ రోజు బోజనంలోకి?"

"కందకూర!"

"కందా! నీ బొందా? అది తింటే నాకు నాలుక దురద పెడుతుందని చెప్పి చచ్చానుగా, మళ్లీ అదే తగిలేశావా?" కుర్చీలో కూర్చుంటూ అరిచాడు నరసింహం.


ఏమీ జవాబివ్వకుండా అలాగే నిల్చుండిపోయింది శాంత.

"సరే, సరే, ఏదో అఘోరించావుగా! తినక చస్తానా? ఈ లోపల ఇంత మజ్జిగ తెచ్చి నా ముఖం మీద తగలెయ్!" చిటపటలాడుతూ అన్నాడు నరసింహం.

వంటింట్లో మజ్జిగ కలుపుతున్న శాంతకు మళ్లీ నరసింహం వేసిన పొలికేక వినిపించింది.

"అది సరే, మన చచ్చు సన్నాసి...అదే నీ ముద్దుల ముండమోపి. కొంపలోనే చచ్చాడా?"

తమ చిన్న కొడుకు గురించే ఆయన అడుగుతున్నదని అర్థం చేసు కున్న శాంత– 'అబ్బ! ఏం మనిషి! నోటికి అడ్డూ ఆపూ లేదు' అను కుంటూ "పెరట్లో ఉన్నాడు!" అని జవాబిచ్చింది.




"ఏంటీ! పెరట్లో అంట్లు తోముతున్నాడా? ముదనష్టపువెధవ? పరీక్ష పాస్ కాకపోతే అదే గతి! ఆ ఇంటర్ పరీక్షలు ఎలా వ్రాసి చచ్చాడట? చెప్పనేలేదు?!"

"బాగానే వ్రాశానని..." శాంత మాట పూర్తి కాలేదు.

"బాగానే వ్రాశానని నీకు మాత్రం చెప్పి చస్తే సరిపోతుందా? వెర్రి పిల్లికి ఏబ్రాసి ఎలుక సాక్ష్య మట! రేపు పరీక్షలో ఫెయిల్ అయితే మీ ఇద్దరూ కలిసి ఏ గంగలోనైనా దూకి చావాల్సిందే!... అయినా ఇప్పుడు ఖాళీయేగా, అలా ఏ లైబ్రరీకో చావొచ్చుగా! నాలుగు మంచి పుస్తకాలు చదివితే ఏమైనా లోకజ్ఞానమైనా వచ్చి ఏడుస్తుంది. ఇటు చావమనోసారి, చెప్పి చస్తాను. అన్నిటికీ నేనే

చావాలి కదా!" రంకెలేశాడు నరసింహం.

నెమ్మదిగా నడుచుకుంటూ తన ముందుకు వచ్చి నిల్చున్న చిన్న కొడుకు వైపు గాంఢ్రించి చూస్తూ– "ఏరా దద్దమ్మా! పరీక్షలు వ్రాసి చచ్చావు కదా! ఎలా వ్రాసావో నాకోసారి చెప్పి చావాలని తెలియదా?" అరిచాడు నరసింహం

"బాగానే వ్రాశాను... నాన్నగా..."

"నా బొంద వ్రాశావు. చూస్తానుగా, రేపు రిజల్ట్స్ వచ్చినప్పుడు! అలా సోంబేరి మొహం వేసుకుని పెరట్లో పడి చావకపోతే ఏ లైబ్రరీకో వెళ్లి చావొచ్చుగా!... నాలుగు కొత్త విషయాలయినా తెలుస్తాయి!" గర్జించాడు నరసింహం.

"ఇదిగో... యిప్పుడే పోతాను నాన్నగారూ!"

అంతే! బ్రహ్మాండం బ్రద్దలైంది. భూనభోంతరాలు దద్దరిల్లాయి.

మిన్ను విరిగి మీద పడ్డంతగా ఎగిరిపడ్డాడు నరసింహం.

"ఏంటీ?! ఏం వాగుతున్నావురా శుంఠా! అది అన్నం తినే నోరా... అశుద్ధం తినే నోరా?" అంటూ ఒక్కసారిగా కొడుకుని కొట్టడానికి లేచాడు నరసింహం.


ఆ ఊపులో అతను మజ్జిగ తాగి అక్కడే పెట్టిన ఖాళీ గ్లాసు కింద పడి పెద్ద శబ్దం చేసింది.

ఆ శబ్దం, ఆయన అరుపు వినగానే– "ఏమైందండీ? ఏమిటా శబ్దం? ఎందుకు అరుస్తున్నారు?" అంటూ పరిగెత్తుకుంటూ వచ్చింది శాంత వంటింట్లో నుంచి.

తను ఏమి తప్పు మాట్లాడాడో అర్థం కాక తల్లి వెనక్కు నక్కాడు ఆమె చిన్న కొడుకు.

"ఏమైందా? నా శ్రాద్ధమయింది! నా పిండాకూడయింది! లైబ్రరీకి 'పోతున్నా'డట ఈ ఛండాలుడు. 'పోవడ'మంటే అర్థం కూడా తెలియదు పనికిమాలిన వెధవకి. 'పోవడం' అంటే 'కాటికి పోవటం' రా త్రాష్టుడా! తెలుగు కూడా సరిగా నేర్చుకోలేవురా భ్రష్టుడా! చక్కగా 'వెళ్తున్నాన'ని అనొచ్చుగా! మాతృభాష కూడా సరిగా మాట్లాడలేని నికృష్టపు వెధవ..."

అతని మాతృభాషా పటిమను చూసి చేష్టలుడిగిపోయి నిల్చుండి పోయింది శాంత, మనసులో 'గురివిందగింజ' ను గుర్తు తెచ్చుకుంటూ.



# ముళ్ళపూడి రమణీయ కథలు

AKSHAGNA PUBLICATIONS సౌజన్యంతో

"కథ చెబుతా వింటావా రాధా?" అన్నాడు గోపాలం, కాఫీగ్లాసు కిందపెట్టి సిగరెట్టు జేబులోంచి తీస్తూ.

"అక్కడికి పేపరు చదవడం అయింది. ఇంక కథలు మొదలుకాబోలు" అంది రాధ కత్తిపీటా కూరలబుట్టా ముందరేసుకుని కూర్చుంటూ.

"పేపరు తరువాత విందుగాని లే... కథ టూకీగా చెప్పేస్తా విను. కథ పేరు శశిరేఖా స్వయంవరం. శశి హీరోయిన్. దృశ్యం వానరోజు రాత్రి. సమయం ఆరుగంటల బైస్కోపు వదలిన తొమ్మిదిగంటల వేళ. రంగం నిద్రబోతున్న పెంకుటింటి అరుగు..." సిగరెట్టు ముట్టించాడు గోపాలం.



## రాధమ్మ బాకీ

"ఊc కొట్టూ..." అన్నాడు పొగ వదుల్తూ.

చెక్కు తీసిన అరటికాయని నీళ్ళలో పడేసి- "ఊc చెప్పండి!" అంది రాధమ్మ.

"సరే మొదట హీరో మోహన్ వస్తాడు రంగం మీదికి. వానలో తడవటానికి యిష్టం లేక అరుగెక్కి నించున్నాడు. రెండు నిమిషాల తేడాలో హీరోయిన్ శశికూడా రానే వచ్చింది. అరుగుమీదికి ఇంకెవ్వరు రారు అనుకో. రెండే పాత్రలు."

"మీరు పేపరు చదువుకోండి బాబూ... కవిత్వం కట్టేసి." అంది రాధ.

"లేదే కథ అయిపోవచ్చిందిగా ఆ కుర్రాడు యెదురుగా ఉన్న వేపచెట్టూ... పచ్చమేడా... పెంకుటిల్లూ... నల్ల మబ్బూ... పల్చని చందమామా, పక్కనున్న భామా మొదలైన వాటి వంక చూడడంమానేసి కేవలం శూన్యంలోకి చూడ సాగాడు.

"ఏం పాపం?" అంది రాధ తల ఎత్తకుండానే.

"అరుగుమీది భామ సుధ కూడా ఈ ముక్కే అనుకుంది. హీరోని అక్కడక్కడ చూసినట్టు గుర్తుకు రాగానే ఈ ముక్కే అడిగేసింది.

"ఆ కుర్రాడు ఈ పిల్లవంక ఓసారి చూసి మళ్ళా శూన్యంలోకి దృష్టి సారించి... ఆపైన అటూ ఇటూ ఊగుతున్న ముంగురులు చూసుకోవడం మొదలెట్టాడు బాధగా."

"ఏం పాపం?" అంది రాధ చిరునవ్వుతో.

"అరుగుమీది భామ సుధ కూడా అదే అడిగింది మళ్ళీ- అప్పుడే తను చూసివచ్చిన సినిమాలో హీరోయిన్ తాలూకు హృదయ కాఠిన్యానికి బలి అయిన హీరోకి చెందిన హృదయం శతచ్ఛిద్రాలయిపోవడం కళ్ళారా చూసిన మీదట తనకి స్త్రీజాతిపై గౌరవం, విశ్వాసం నశించి అంతకు మునుపే ప్రేమతో, కన్నీళ్ళతో నిండి, స్థానిక కన్య మోసానికి గురియైన తన హృదయ కుండ పగిలిపోయిందని!"

"కుండేమిటండీ నా తలకాయ భాండం."

"ఆ కుర్రవాడు గబగబ చెప్పేసి... మళ్ళీ ముంగురులు చూసుకోవడం మొదలెట్టాడు- వేడిగా బరువుగా రొప్పుతూ. ఆవటాన ఆ పిల్లకి ఆ పిల్లవాడి జుట్టు సవరించాలని పించిందట."

రాధ నవ్వింది.

"అవునుగానండి, ఆ పిల్లకి అదేం బుద్ధండి-అలా అరుగులమీద కనిపించిన మొగాళ్ళజుట్లు సవరించడ మేమిటండీ అందులోనూ పెంకుటింటి అరుగాయె."

"ఏమో! ఆడవాళ్ళ హృదయం లోతని షేక్స్పియరుగామోసన్నాడు. నాకు బాగా తెలీదు... కథ విందూ... ఆ పళంగా ఆ అమ్మాయి యేమందో తెలుసా? సరేనబ్బాయ్! జరిగిందేదో జరిగింది, ఆ ముక్కలిలా పారేస్తే అవి అతికి నేను దాన్ని జీవంతో నింపుతానూ, నీ కిష్టమేనా అందిట!" గోపాలం విరగబడి నవ్వసాగాడు తన చమత్కారానికి.

రాధ ముక్కుమీద వేలేసుకుంది.

"అయ్యో!... ముక్కూ మొహం ఎరుగని పరాయి వాడితో అవేం మాటలండీ?" అంది సాగదీస్తూ.

"ముక్కూ మొహం తెలియడానికి ఆ పిల్ల ముక్కు నీకుమల్లె కొట్టొచ్చినట్టు కనబడు


తుందనుకున్నావా? ఆ పిల్లది మామూలు ముక్కే."

"బావుంది. మధ్య నా ముక్కు గొడవెందుకు లెండి. కథ కానీండి."

"కథ కేముంది అయిపోయినట్టే, ముందరా కుర్రాడు ససేమిరా స్త్రీని నమ్మనన్నాడు. ఆ పిల్ల, కాదు కూడదంటూనే అటు తిరిగి ఏడుపు లంకించుకుంది. అప్పుడు కుర్రాడు ఆ పిల్ల వంక తిరిగి నీ పేరేమిటన్నాడు.

'సుధ' అని చెప్పి, నీ పేరో అంది... మోహన్ అన్నాడు. అంటూనే సు...ధా! అన్నాడు గాఢంగా, హృదయం చీల్చుకొచ్చిందిలే ఆ మాట. వెంటనే సుధకూడా... మో...హ...న్! అంది! ఇది కూడా హృదయం చీల్చుకు వచ్చిందేలే.

ఈ కథ **'అక్షజ్ఞ పబ్లికేషన్స్'** వారి **'రాధాగోపాలం'** పుస్తకంలో ప్రచురించబడినది.
ఈ పుస్తకంలో 'ముళ్ళపూడి వారి 5 రమణీయ కథలు ఉన్నాయి.
వెల: 125 రూపాయలు.
ఈ పుస్తకం కావలసినవారు ఈ నెంబరుకు సంప్రదించండి–
**8341450673**



"రెండూ హృదయం చీల్చుకు వచ్చినవే నన్న మాట. బావుంది... ఆ తరువాత?" అంది లెక్కల్లో రెండాకులెక్కువ చదివిన రాధమ్మ.

"తరువాత నీకు తెలియందేముంది?" రాధ కోపం ప్రకటించింది.


"నాకేం తెలుస్తాయిలెండి. ఓ హృదయమా! వో ప్రేమా! అనడమూ మీకే చెల్లింది. అదీ ఇదీ అంటూ వెక్కిరించడమూ మీకే చెల్లింది. ఓడ దాటాక బోడి మల్లయ్యా అన్నాట్ట ఎవరో!"

"కోప్పడకు రాధా ! నే ననేది అది కాదు."

"ఏదయినా అనండి. నాకేం అన్నీ మీకే చెల్లాయి." అంది రాధ మూతి ముడుచుకుని.

గోపాలం విరగబడి ఇంగ్లీషులో నవ్వాడు.

"ఆల్ రైట్ వాల్ రైట్... అమ్మాయ్! నేను ఓడదాటా లేదూ... బోడి మల్లయ్య అనాలేదులే. మాది కాశీ మీది రామేశ్వరం మా నాన్నా మీ నాన్నా విశాఖపట్నంలో కలుసుకుని నన్నూ నిన్నూ ఓ ఇంటి వాళ్ళని చెయ్యాలనుకున్నారు! చేశారు!! పెద్దలు ఆశీర్వదించి తదర్పిత చందన తాంబూలాది సత్కారాలు స్వీకరించారు! మంగళం మహత్ శ్రీశ్రీశ్రీ నువ్వూ నేనూ మొగుడూ పెళ్ళాం. అంతకుముందు నేను నిన్ను చూడలేదు. ప్రేమించలేదు. అంతేనా? అమ్మయ్య!" అంటూనే గోపాలం పేపరు చాటేసుకుని చెడా మడా చదవ సాగాడు.



"ఆఁ! అంతే! అంతే!! మీరలా వెక్కిరించారు గాబట్టి అంతే!!!" అంది రాధ బుట్టలో ఉల్లి పాయలు బయటకు తీస్తూ.

గోపాలం పేపరు వెనుకనుంచి తొంగిచూసి,

"ఉల్లిపాయలు నాకు సయించవు. అవి మానెయ్... తరువాత నాకు హృదయం లేద న్నావు గాబట్టి నా బాకీ యిచ్చెయ్యి!" అన్నాడు దబాయింపుగా.

"మీ బాకీ ఏమిటి!" అంది రాధ కళ్ళు చిట్లించి.

"మన పెళ్ళికి ముందరి ఎస్టాబ్లిష్‌మెంటు చార్జీలు!" అన్నాడు గోపాలం.

"ఎస్టాబ్లిష్ మెంటు చార్జిలేమిటీ?!"

"ఎరగనట్టే పెద్ద... నువ్వే అంటూ వుంటా

వుగా బోలెడు ఉత్తరాలు నీకు రాశానని! వాటికీ వాటికి అయిన ఖర్చులు ఇచ్చుకో."

"బావుంది. నేను మిమ్మల్ని ఉత్తరాలు రాయమని పిలిచి బొట్టెట్టి అడిగానా నాకేం తెలీదు బాబూ."

"నేను ఎన్నడూ బొట్టెట్టుకోలేదు... అది సరేగాని. అదేం కుదరదమ్మాయ్ మర్యాదగా బాకీ తీర్చు. లేకపోతే మీ నాన్న మీద కేసు పెడతా!"

"ఇది మరీ బావుందండీ... మా నాన్న మిమ్మల్ని పిల్చి నాకు లవ్ లెటర్స్ రాయమని చెప్పాడా?" అంది రాధ సుదురు మీద నుంచి ముఖానికి అడ్డంగా వేళ్ళాడుతున్న మెత్తని కురులను పైకెగతోసుకుంటూ.

గోపాలం కంగారుపడ్డాడు.

"అహహాఁ! అవలా ఉంచు, తీసెయ్యకు. అవలా ఉంటేనే నాకు బావుంటుంది."

"అదిసరే మీ నాన్న మీద కేసు పెడతాను. అమాయకుడినైన నా హృదయాన్ని ఆక ర్షించి...శాస్త్రం చెప్పినట్టు...నాచేత ఉత్త రాలూ అవీ రాసేటట్టు చేశావు. నువ్వు అప్ప టికి మైనరువి కాబట్టి, ఇందులో మీ నాన్నకి ప్రత్యక్ష సంబంధం లేకపోయినా ఆయనదే బాధ్యత. ఇదంతా ఎందుకంటావూ... హాయిగా పేపరు చదువుతా వినెయ్!"

రాధ తల పైకెత్తి పకపక నవ్వింది.

"నా మొహంలా వుంది మీ ప్రతిపాదన" అంటూ.

## ఈ నెల 'దినం'



**నేషనల్ పొల్యూషన్ కంట్రోల్ డే -డిశంబర్,2**




"ఏదో నీ అభిమానం కొద్దీ అలా మెచ్చు కొంటావు!" అన్నాడు గోపాలం వినమ్రుడై.

తదుపరి అనిమిషుడై ఆమెవంక చూసి... ముగ్ధుడైపోయాడు.

"రాధా! దేవుడు నీకింత అందం... ఇన్ని గుణాలూ... చక్కని మనస్సూ ఇచ్చి పేపరు చదవాలన్న ఉత్సాహం ఇవ్వనందుకు విచారిస్తు న్నాను. పోతే పోయిందిలే. పేపరు వినవద్దు. అంతేకాదు ఉల్లిపాయలు కూడా తరుగు. నేను మెల్లిగా పాడుతూ వుంటాను."

రాధ తుళ్ళిపడింది.

"ఏవండీ! ఇలా చూడండి. పోనీ ఆ పేప రేదో చదవండి. మీ మాట కాదనడం నా కిష్టం లేదు."

గోపాలం చదివాడు.

"....అని ఉద్ఘాటించి ఆయన ఇంకా ఇలా అన్నారు..."


"ఏవండీ! ఇలా చూడండి!"

"ఏం! ఏఁ వొచ్చింది?"

"మీకు... అరిటికాయి ఆవపెట్టి వండితే ఇష్టమా? లేకపోతే కమ్మగా పోపులో వేస్తే బావుంటుందా? చెప్పండి! పుల్లగా పులుసు వుండనే వుంటుంది."

గోపాలం పెదిమలు బిగించాడు. అలవాటు ప్రకారం నాసాపుటాలు ఎగరేశాడు. కాని, హుంకరించడానికి భయపడ్డాడు... గుటక మింగాడు.

"రాధా! నువు నా బాకీ దీర్చవు. పాటవినవు. పేపరుకూడా వినవు. నేను కోర్టుకి వెళ్ళితీరత తాను. ఆఁ!" అన్నాడు.



"ఏమోబాబూ కోర్టుకే వెళ్తారో గోలుకొండ కెళ్తారో కోటిపల్లి కెళ్తారో మీ ఇష్టం. మళ్ళీ వంట ఆలీశ్యమైందని నామీద ఎగరక్కరలేదు."

"నా బాకీ తీర్చవా అయితే!"

"ఇదెక్కడి గోలండీ!... పెళ్ళాం దగ్గిర బాకీ వసూలు చేస్తానంటారు? నాకేం తెలీదు... అదుగో ఎవరో వస్తున్నారు. చూడండి!"


ఆ వచ్చిన ఎవరో మహాదూకుడుగా వచ్చి వంటింటి గుమ్మంమీద ఆగాడు.

అతగాడి పేరు జి.వి.మూర్తి.

గోపాలానికి ఈ క్షణంలో జి.వి.మూర్తి రావడం పూర్తిగా నచ్చలేదు!... అంటే కొంత నచ్చిందని కాదు... మొగుళ్ళూ పెళ్ళాలూ పొద్దుటి పూటల్లో కాఫీలు తాగి సరదాగా సరసాలాడుకుంటూంటే, జి.వి.మూర్తులూ, ఎన్.కె.రావులూ కొంపంటుకుపోతున్నట్టు ఇలా క్యూలో వచ్చేయడం బావులేదనుకున్నాడు గోపాలం.

జి.వి.మూర్తి మాత్రం ఈ దంపతుల చిరచిరలూ కొర కొరలూ చూసి, బోలెడు ముచ్చటపడి, వాళ్ళ నాయ నమ్మ అనే 'చిలకా గోరింక' అనే మాట జ్ఞాపకం చేసు కుని ఎంతో ఇదైపోయాడు.

"ఏరా! ఎల్. కె. గోపాలం! ఏవమ్మా ఎల్.కె.రాధాగోపాలం! కులాసానా?... కాఫీ లయ్యాయా?" అన్నాడు టైము చూసుకుంటూ.





గోపాలానికి ఒళ్ళు మండిపోతోంది.

ఇకిలిస్తూనే "ఏరా జి.వీ.మూర్తి!" అన్నాడు.

"ఆఁ! ఏవుందిరా?" అన్నాడు.

మళ్ళీ జీ.వీ.మూర్తి– "ఊఁ ఇంకేమిట్రా!" అన్నాడు టైము చూసుకుంటూ.



ఎల్కే గోపాలం పేపరు చాటేసుకుని– "హు! ఏముందిరా?" అన్నాడు.

రాధ పకాలున నవ్వింది.

"బావుందర్రా మొత్తానికి ఈ ప్రభాతవేళ మీ సంభాషణ తాత్పర్యం 'ఏముందిరా' అంటే 'ఏం లేదురా' అనేదని నాకు సులభంగా అర్థమై పోయింది. సరే కాని మూర్తిగారూ, మా ఆయన్ని ఒక్కసారి అలా అలా తిప్పి... అవీ ఇవీ... చూపించి తీసుకు రండి బాబూ! చిటికెలో వంట చేసే స్తాను... పొద్దుటి నించీ ఒక్కటే అల్లరి!" అంది.


గోపాలం పేపరు చాటునించి తొంగిచూసి– "హూఁ అల్లరి! మరే అల్లరి. నేను కదూ?– సరేలే నీకూ నాకూ పేచీ ఎందుకు? నువ్వు పేపరు వినొద్దు బాగు పడొద్దు!... నా బాకీ ఇచ్చెయ్యి!" అన్నాడు.

"చూశారండి మూర్తిగారూ! పొద్దుట్నించీ ఒక్కలా వేధిస్తున్నారు. బాకీ బాకీ అనీ, నేను బాకీ ఏమిటండీ!"

గోపాలం పేపరు కింద పడేశాడు.

"సరే ఆ మాట మీద నిలు. మొదటినించీ వీడికి మనసంగతి తెలుసు గద! వీడు మనకి సాక్షి. అందులోనూ బొత్తిగా నిజం చెప్పేరకం! చెప్పరా సింగినాదం! ఈ అమ్మాయి నా కెంత బాకీయో!"

**(ఆ బాకీ సంగతి తేలాలంటే వచ్చే సంచిక దాకా ఆగాల్సిందే)**



# హ్వా...హ్వా... ఇలానూ పెళ్లి చేయొచ్చు!

ప్రతాప వెంకట సుబ్బారాయుడు
9393981918

ఆదివారం ఉదయం.

ఉప్మాను అన్నం స్థాయిలో తిని, కాఫీ తాగి తీరిగ్గా త్రేన్చుతూ కూర్చున్న కొడుకు రామంతో–


"రాఘవేంద్రరావన్నయ్య హాస్పిటల్లో అడ్మిట్ అయ్యాడట చూసొద్దం రా! మీ నాన్న చనిపోయినప్పటి నుంచి మన మంచి చెడు చూశాడు. అవసరానికి ఆదుకున్నాడు. ఆయన్నొకసారి చూసి, కుటుంబ సభ్యులను పరామర్శించి వద్దాం!" అంది అనసూయమ్మ.

"ఏవిటీ! పరామర్శించడానికి అంత దూరం వెళ్ళడమా? ఆయనెలాగూ రెండు మూడు రోజుల్లో డిస్చార్జ్ అవుతాడు. పైగా మనకు బండి లేదాయే. క్యాబ్ మాట్లాడుకుని వెళితే... తడిసి మోపెడవుతుంది. హైదరాబాదులో ట్రాఫిక్, రోడ్ల సంగతి నీకూ తెలుసుగా... ఇప్పుడెళితే ఒళ్ళు హూనమై ఎప్పటికో, ఏ రాత్రికో వస్తాం. నేను తెల్లారుతూనే ఆఫీసుకెళ్ళాలి."

కొడుకు వంక తేరిపార చూసి– "ఒక్కసారన్నా చూడకపోతే ఎలారా?... బాగుండదు. మనకు ఆయన చాలా చేశారు!" అంది చిరాకును బాధను వ్యక్తం చేస్తూ.

"చూడొద్దని నేనన్నానా? ఒక్క నిముషం" అని కొన్ని నిముషాల తర్వాత...

"ఆఁ! అమ్మ మామయ్యను చూస్తుందిట. ఒక్కసారి చూపించరూ... ఆ... అమ్మా! ఇదిగో మామయ్య." అని ఫోన్ ఆవిడ చేతికిచ్చాడు.



చేతికి, ముక్కుకు గొట్టాలతో నీరసంగా మంచం మీదున్న రాఘవేంద్రరావును వీడియో కాల్‌లో చూసిన అనసూయమ్మ కళ్ళవెంట నీళ్ళు కారాయి.

"ఇలా అయిపోయావేమిటి అన్నయ్యా?"

పేలవంగా నవ్వాడాయన.


వాళ్ళావిడ ఫోన్ తనవైపు తిప్పుకుని–

"ఆఫీసునుండి ఇంటికి వస్తూనే కుప్పకూలి పోయాడు. ఇప్పటికి నాల్రోజులైంది హాస్పిటల్లో అడ్మిటై. డాక్టర్లు ఏ విషయమూ చెప్పరు. మా పిల్లలతో సహా అందరూ ఫోన్లో పలకరించడం తప్ప ఒక్కసారీ ఇటు రావడం లేదు... బిక్కు బిక్కుమంటూ నేను ఒక్కదాన్నే ఇక్కడ ఇలా.." కొంగుతో కళ్ళొత్తుకుంటూ అందావిడ.

అనసూయమ్మకు ఏం మాట్లాడాలో అర్థం కాలేదు. అంతలో ఆవిడ చేతిలోంచి రామం ఫోన్ అందుకుని– "అత్తయ్యా! బెంబేలు పడకు. అంతా త్వరలో సర్దుకుంటుంది. మామయ్య కోలుకుంటాడు... వేరే ఇంపార్టెంట్ కాల్ వస్తోంది. ఫోన్ పెట్టేస్తున్నాను." అని కాల్ కట్ చేసి... "చూశావామ్మా! టెక్నాలజీ పుణ్యమాని పైసా కర్చు కాకుండా, అక్కడికి వెళ్ళకుండా మనింట్లోంచే ఆయణ్ని ఎలా చూశామో, అత్త య్యను ఎలా ఓదార్చామో?" అన్నాడు ఆనం దంతో కళ్ళు మెరుస్తుండగా.

అనసూయమ్మకు ఏం మాట్లాడాలో తెలియ లేదు.

✦✦✦




జనంతో పూర్ణ గర్భినిలా ఉన్న ఆర్టీసీ బస్‌లో ఊపిరాడకుండా నుంచుని రామం ఆఫీసుకు వెళుతూండగా ఫోన్ మోగింది.

అతికష్టం మీద జేబులో నుంచి ఫోన్ తీసి చూశాడు... వైదేహి!

"బస్‌లో చిరాగ్గా ఉంది... ఆఫీసుకెళ్ళి హాయిగా సీట్లో కూర్చున్నాక ఫోన్ చేయనా?" అన్నాడు.

"అలాగే!" అని ఫోన్ పెట్టేసింది.

ఆఫీసుకు చేరుకుని సీట్లో జేరగిలబడి... వైదేహికి ఫోన్ చేశాడు.


"హాయ్! మేరే జాన్..." సన్నగా ఈలేస్తూ అన్నాడు.

"అన్నట్టు వచ్చే ఆదివారం మనం ఎక్కడి కన్నా ఔటింగ్‌కు వెళదామా?... బోర్ కొడు తోంది." అడిగింది వైదేహి.

"అవుటింగా!... ఎందుకు?... ఒకప్పుడంటే ఆయా ప్రదేశాలకెళ్తే తప్ప చూసే వీలుండేది కాదు. ఇప్పుడెంచక్కా ఇద్దరం కలిసి మన దగ్గర్లో ఉన్న పార్క్ లో దగ్గరదగ్గరగా వెచ్చగా కూర్చుని యూ ట్యూబ్‌లో ఏ కాశ్మీర్లో... కన్యా కుమార్లోని అందమైన దృశ్యాన్ని చూస్తూ..."

"ఆ చూస్తుంటే ఒళ్ళు పులకరిస్తుందా? మనసు పరవశిస్తుందా? మనం ప్రేమలో పడి మూడేళ్ళవుతోంది. ఎక్కడికైనా వెళ్ళామా? వన్ ప్లస్ వన్ ఆఫర్‌లో టికెట్లు వస్తే సినిమాకు తీసుకెళ్తావ్. షాపింగ్‌మాల్‌లో ప్రోడక్ట్‌ను ఇంట్రడ్యూస్ చేస్తూ కాంప్లిమెంటరీ గిఫ్ట్ లిస్తే భద్రంగా తెచ్చి నా చేతిలో పెడతావ్! మన పెళ్ళయ్యాక మన జీవితం ఎలా ఉంటుందో ఊహిస్తే భయం వేస్తోంది." అంది.

"ప్రేమ ఎప్పుడూ పర్యటనలు, కానుకల పునాది మీద నిలబడకూడదు వైదేహీ... మన సుల కలయికే ముఖ్యం. సమయాన్ని వ్యర్థం చేయకూడదు. డబ్బును ఖర్చు చేయకుండా ఆదా చేయాలి.. అప్పుడే భవిష్యత్తు బాగుం టుంది. రేపు పెళ్ళై పిల్లలు పుట్టి వారి బాధ్య తలు నెరవేర్చాక మనం ఎంచక్కా హాయిగా ఎక్కడబడితే అక్కడికి... ఆనంద విహారం చెయ్యొచ్చు. ముందు చూపంటే అదే. అయినా అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ... అన్నీ మన చెంతకి తెస్తుంటే ఎక్కడికో పోనేలా?... ఎంజాయ్



చేయనేలా?...” అన్నాడు.


“అక్కడ మా నాన్నా అంతే! ఇక్కడ నువ్వూ అంతే!! టెక్నాలజీతో కళ్ళూ, కడుపూ నింపుకుంటారు. భగవంతుడు నాకు విశాలమైన నుదురు ఇచ్చాడు కాని, దానిమీద రెండు గీతల మంచి రాత రాయలేదు. హుం'.” అని ఫోన్ కట్ చేసింది.

‘మీ ఆడాళ్ళు ఎప్పుడు మగాళ్ళని అర్థం చేసుకున్నారు గనక. అయినా, నీ కోపం ఇన్‌స్టాలో స్టోరీ లాంటిది. ఇరవైనాలుగ్గంటల తర్వాత మాయమైపోతుంది. నాకు తెలీదూ’ అనుకుంటూ కంప్యూటర్ ఆన్ చేశాడు.

“బాస్ ఇవాళ ఎండ్ ఆఫ్ డేకి వర్క్ కంప్లీట్ చేసి ఫైల్ అప్లోడ్ చేయమన్నాడు.” అన్నాడు ఆఫీస్ బాయ్.

“చేస్తాను! ఎందుకు చెయ్యను. టెక్నాలజీ వల్ల ఐటీలో పనిచేసే వాళ్ళు కడుపులో చల్ల కదలకుండా ఇంట్లో కూర్చుని తమకు తోచినప్పుడు వర్క్ ఫ్రం హోం చేస్తుంటే, పిల్లలు సైతం ఆడుకున్నాక మిగిలిన టైంలో ఆన్ లైన్ క్లాసులకు అటెండ్ అవుతూంటే, క్లరికల్ జాబ్ అవడం మూలాన నేను మాత్రం రంచనుగా పడుతూ... లేస్తూ ఆఫీసుకు తగలడి గాడిద చాకిరీ చెయ్యాల్సొస్తోంది... అయినా నేను అమితంగా అభిమానించే టెక్నాలజీ నన్నెందుకు కరుణించడం లేదో?’ గొణుక్కుంటూ పని మొదలెట్టాడు.

✦✦✦



సాయంత్రం ఆఫీసు అయిపోగానే... తమ ప్రేమకు వైదేహి తండ్రి అనుమతి తీసుకుందామని వాళ్ళింటికి వెళ్ళాడు రామం.

వాకిట్లో మామిడి చెట్టుకింద తీరుబడిగా వాలుకుర్చీలో కూర్చుని ఎఫ్.ఎం.లో పాటలు వింటున్నాడు వైదేహి తండ్రి సురుచిరరావు.

అప్పటికే రామం వస్తున్న విషయం కూతురు చెప్పి ఉండడంతో లేచి గేటు తీసుకుని లోపలికి వస్తున్న అల్లుణ్ని ఆప్యాయంగా ఆహ్వానించాడు.

“మా అమ్మాయి ప్రేమించిందని కాదుగాని, నువ్వు నాకు తెగ నచ్చేశావయ్యా... నవలలు, సినిమాల్లోని తండ్రుల్లా నీ స్థాయి, తాహతు ఏంటి? నీకు పిల్లనివ్వనులాంటి మాటలనను. మా అమ్మాయిని నువ్వుగాక... ఇంకెవడూ సుఖంగా చూసుకోలేడు. ఎప్పటికప్పుడు టెక్నాలజీని అందిపుచ్చుకునేవాడు, సమయాన్ని, డబ్బును పొదుపు చేసేవాడు నా అల్లుడైతే బాగుణ్ననుకున్నాను. అవన్నీ నీలో పుష్కలంగా ఉన్నాయని అమ్మాయి మాటల్లో తెలిసింది. సరిగ్గా నాకు కావలసిన లక్షణాలున్న వాడివే అల్లుడిగా దొరికావు. త్వరలో మీ ఇంటికొచ్చి మాట్లాడతాను.” ఆనందంగా అన్నాడు సురుచిరరావు.

అప్పుడే కాఫీ కప్పులతో ఆ గదిలోకి అడుగు పెడుతున్న వైదేహి, తండ్రి మాటలు విని కోపంతో పళ్ళు కొరుక్కుంది.

✦✦✦

ఒకనాటి మంచి రోజున సురుచిరరావు రామం ఇంటికెళ్ళి–

“చూడమ్మా! మీ ఒక్కగానొక్క అబ్బాయికి, నా ఒక్కగానొక్క అమ్మాయినీ ఇచ్చి పెళ్ళి చేయడానికి నాకేం అభ్యంతరం లేదు. ప్రేమ ఇంత గొప్పదని నాకు తెలియదు. అనవసరంగా సినిమాలు చూసి తప్పుగా అర్థం చేసుకున్నాను. ఆడపిల్ల తండ్రిని, ఇప్పటిదాకా సంపాదించి వెనకేసింది ఏం లేదు. పెళ్ళి ఇప్పటి టెక్నాలజీ సహాయంతో ఏదో నాకు తోచినట్టుగా చేస్తాను. మీరు పెద్ద మనసుతో అంగీకరించాలి...” ప్రాధేయపూర్వకంగా అన్నాడు.

“అలాగే అన్నయ్యా! వాళ్ళిద్దరినీ ఒకటి చేయడం ముఖ్యం కాని... లేనిపోని ఆడంబరాలు ఎందుకు?”



“వెన్నలాంటి మనసున్న మీ ఇద్దరితో... బంధం కలవడం నా సుకృతం.” వెళ్ళడానికి లేచి నుంచుంటూ దణ్ణం పెట్టాడు.

✦✦✦

“అల్లుడూ! మీ ఇద్దరి పెళ్ళి మన ఊళ్ళోని వేంకటేశ్వరస్వామి సమక్షంలో, గుళ్ళో జరుపుతున్నాను. నా గుండెల మీద ఉన్న గ్యాస్ స్టవ్ దిగుతున్నందుకు, నువ్వు మా అమ్మాయితో ఒకింటివాడివి అవుతున్నందుకు ఆనందంగా ఉందయ్యా.” అంటూ ఆనందభాష్పాలు అక్కడ టేబుల్ పై ఉన్న టిష్యూ పేపర్‌తో తుడుచుకుని...

“అన్నట్టు నువ్వు బంధు మిత్రులతో సహా ఎవరెవరికి శుభలేఖ ఇచ్చి పెళ్ళికి ఆహ్వానించావో ఆ లిస్ట్, వాళ్ళ కాంటాక్ట్ నెంబర్లు నాకివ్వు.” అన్నాడు సురుచిరరావు.

రామం ఇచ్చాడు.

✦✦✦

ఆ రోజు శుభముహూర్త ఉదయం.

రామం, వైదేహిల పెళ్ళి.


పెళ్ళిబట్టల్లో ఉన్న రామం, ఆటోలో తల్లితో గుడికి వచ్చాడు.

అక్కడ వైదేహి, సురుచిరరావు తప్ప ఎవరూ లేరు.

పెళ్ళి మంటపంలా గ్రీన్ స్క్రీన్ చుట్టూతా అమర్చి ఉంది. మధ్యలో రెండు పీటలున్నాయి.

పక్కగా పురోహితుడు, పల్లెంలో తాళి ఉంది.

“పెళ్ళికి, మావాళ్ళూ, మీవాళ్ళూ ఎవరూ




రాలేదేమిటో అన్నయ్యా!” ఆశ్చర్యంగా అంది అనసూయమ్మ.

“అవును మామయ్యా! పెళ్ళనంగానే విందారగించడానికి పరిగెత్తుకొచ్చే నా ఫ్రెండ్స్ రాకపోవడమూ విడ్డూరమే.”

“అదా! నేనే అందరికీ ఫోన్లు చేసి... డబ్బు ఖర్చు చేసి, దూరభారాలు లెక్కచేయకుండా పెళ్ళికి రావద్దని, మాంగల్యం తంతు పూర్తయ్యాక జూమ్లో దంపతులను చూస్తూ థంప్సప్ చూపించమని చెప్పాను.

అందరిళ్ళకీ స్విగ్గీ ద్వారా భోజనాలు చేరే ఏర్పాటు చేశాను... వేస్టేజీ ఉండదు. పెళ్ళి భోజనాలు ఎవరింట్లో వాళ్ళు ఆనందంగా కూర్చుని తింటారు.

అదిగో ఆ వీడియో అతను, ఇదిగో ఈ గ్రీన్ స్క్రీన్ లో ఉన్న మనల్ని, పెళ్ళిని వీడియోతీసి తర్వాత జనసమూహాన్ని, హంగు ఆర్భాటాలని కూర్చుతాడు. అమీర్ పేటలో కోర్సు చేస్తున్న తన్ని మాట్లాడాను. కుర్రాడు గ్రాఫిక్స్‌లో జమ్. డిజిటల్ కెమెరా అద్దెకి తెచ్చాను. అన్నీ తక్కువకే! ఎడిట్ అయి ఫుల్ వీడియో వచ్చాక యూ ట్యూబ్లో అప్లోడ్ చేసి లింక్ అందరికీ పంపుదాం. వాళ్ళ శుభాకాంక్షలు, ఆశీర్వచనాలు కామెంట్ సెక్షన్లో పెడతారు...

ఊపిరి పీల్చుకుని...

“టెక్నాలజీని జనాలింకా పూర్తిగా ఉపయోగించట్లేదయ్యా. నీ పెళ్ళి అందరికీ ఆడంబరంగా కనిపించే నిరాడంబర పెళ్ళి. ఇది ఇకముందు ఎన్నో పెళ్ళిళ్ళకు ఇన్స్పిరేషన్ అవుతుంది... మీ అమ్మగారన్నట్టు మనసులు కలవడం ముఖ్యంకాని... డబ్బు ఖర్చవడం కాదు కదా! టెక్నాలజీ విలువ తెలిసిన వాడివి కాబట్టి నా ఆలోచనలతో ఏకీభవించావు. లేకుంటే మా అమ్మాయికి ఈ జన్మలో పెళ్ళి చేసేవాణ్ని కాదు...” ఇంకా ఏంటేంటో చెప్పుకుపోతున్నాడు సురుచిరరావు.

అప్పటికే ఆ తల్లీకొడుకుల చెవులు దిబ్బళ్ళేశాయి.... మనసులు మొద్దుబారాయి.









**గతంలో...** అమెరికాలో స్థిరపడ్డా బ్రహ్మచారి చందు. అందరికీలానే చందు పెళ్ళికోసం తండ్రి తన మరదలు సుబ్బలక్ష్మిని పెళ్ళి చేసుకోమని నెత్తినోరు కొట్టుకుని మొత్తుకుంటుంటాడు. తనకి మరదలు మీద ఏ ఫీలింగ్ లేదని చందు తెగించి చెప్పేస్తాడు. మూడు నెలల్లో యోగ్యురాలైన అమ్మాయిని తెచ్చి మా ముందు పెట్టు... లేదంటే చచ్చిపోతానని బెదిరిస్తూ తండ్రి ఈమెయిల్ పంపిస్తాడు. అమ్మాయిని వెతికే పనిలో ఉంటాడు చందు. మెక్సికన్ కిడ్నాపర్ ఓలేకి, సుబ్బు ఒక ఫోటో ఇచ్చి, ఆ అమ్మాయిని కిడ్నాప్ చేయమని చెప్తాడు. ఆ అమ్మాయి తెలంగాణ అసోసియేషన్ వారు నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాల్లో 6వ అయిటమ్ చేసే అమ్మాయని చెప్తాడు. ఆ కార్యక్రమం అయిపోయాక సౌమ్యను కిడ్నాప్ చేసి, ఒక గదిలో బంధిస్తాడు ఓలే!.... సౌమ్య ఓలేని నానా విధాలుగా ఇబ్బంది పెడుతుంటుంది. ఆమె పెట్టే ఇబ్బందులు భరించలేక ఆమెని విడుదల చేస్తాడు ఓలె. ఇందు నాన్న తెలంగాణ అబ్బాయికే యిచ్చి ఇందు పెళ్ళి చేయాలనుకుంటుంటాడు. ఆంధ్ర కుర్రాడు చందుని ఇష్ట పడుతుంది ఇందు. అయితే ఇందు నాన్న తెలంగాణ అబ్బాయికే ఇందునిచ్చి పెళ్ళి చేయాలనుకునేందుకు కారణం వంద సంవత్సరాల గతంలోకి వెళ్ళాల్సిందే... అలా వెళ్ళాక... సుబ్బారావు. అప్పన్నలు పోలీస్ ట్రైనింగ్ కోసం హైదరాబాద్ వెళతారు. గోల్కొండ కోట దగ్గర్నుంచి ఒక పొట్టి వ్యక్తి వీళ్ళను వెంబడిస్తుంటాడు. సుబ్బారావు, అప్పన్నలు ఒక పార్టీకి వెళతారు. అక్కడోహత్య జరిగి, ఒక నక్లెస్ దొంగిలించబుతుంది... పోలీసులు ఎన్‌క్వైరీ చేస్తుంటారు.

**రామం, రచన, చందు అమెరికాలోని హ్యూస్టన్ నగరంలో ఉన్న ఓ పెద్ద షాపింగ్ మాల్‌లోని పార్కింగ్ లాట్‌లో కారులో వేచి చూస్తున్నారు.**

**"ఇంకా ఇందు రాలేదేం? నువ్వు సరిగ్గానే చూసావా?"అడిగాడు రామం.**

**"అబ్బా! ఈ షాపింగ్ మాల్‌కు వస్తున్నట్లు ఆమె ఫేస్ బుక్ స్టేటస్‌లో క్లియర్‌గా పెట్టింది." చెప్పాడు చందు.**

**"సరేగానీ... అమ్మాయితో మంచిగ మాట్లాడు. అడ్డమైన సినిమాల్లో చూపించినట్లు తిక్కతిక్కగ మాట్లాడకు... నేను చెప్పినట్లు మాటామాటా కలుపు... ఆమెతో దోస్తీ పెంచుకో!" అంది రచన.**

చందు తలూపాడు.

ఇందు కారొచ్చి పార్కింగ్ లాట్‌లో ఆగింది.

ముగ్గురూ, ఆమెకు కనిపించకుండా తమ కారులో కిందికి వంగారు.

చందు, కారు దిగి ఆమెను అనుసరించాడు.

రామం, పెట్టుడు గెడ్డంతో... కళ్ళ కింద సుర్మాతో ఉన్నాడు. రామం, అతని పక్కనే బుర్ఖాలో రచన, చందును అనుసరించారు.

ఇందు, షాపింగ్ మాల్‌లోని ఒక బట్టల షాపులోకి వెళ్ళింది.

చందు అదే షాపులోకి వెళ్ళి, అప్పుడే ఆమెను అకస్మాత్తుగా చూసినట్లు–

"హాయ్.." అన్నాడు.

ఆమె చిరునవ్వుతో– "హాయ్.." అంది.

"కొత్త బట్టలు కొనడానికి వచ్చారా? హి... హి.. హి... " అన్నాడు.

"కాదు! పాత బట్టలు కొనడానికి..." అని కిలకిలా నవ్వింది.

"హ్హి...హ్హి...హ్హి...హ్హి...జోకు బాగుంది!" అన్నాడు.

"మీరు ఈ షాప్ కే వస్తారా?" అడిగింది.

"యా...యా...ఈ షాప్ అంటే నాకు చాలా ఇష్టం. యూ నో... ఎప్పుడూ ఈ షాప్‌లోనే కొంటాను. అమెరికా వచ్చాక నేను వేసుకున్న బట్టలన్నీ ఈ షాపులో కొన్నవే!..." అన్నాడు చందు.

ఈ లోపు... ఆ షాప్‌లో పనిచేసే ఒక అమ్మాయి వచ్చి... "ఈ షాప్ నిన్ననే కొత్తగా తెరిచాం... మీ బిల్ లో పది శాతం డిస్కౌంట్ ఇస్తాం... హ్యాపీ షాపింగ్!" అనేసి వెళ్ళి పోయింది.

చందు గతుక్కుమన్నాడు.

ఇందు అతని వాలకం చూసి... నవ్వు కుంటూ..."ఈ షాప్ కొత్తగా తెరిచారాని తెలిసి, బట్టలలో ఏమైనా కొత్త డిజైన్స్, మోడల్స్ వచ్చాయేమో చూద్దామని వచ్చాను." అంది.

"ఓహ్...ఐసీ! ఇదే షాపింగ్‌మాల్‌లో ఇంకో షాప్‌కు వస్తుంటాను. వాలిసుగ్రీవుల్లాగా... ఆ షాపూ, ఈ షాపూ ఒకేలా ఉండేసారికి... సారీ, నేను కన్ఫ్యూజ్ అయ్యాను!" అన్నాడు చందు.

ఈలోపు, బుర్ఖాలో ఉన్న రచన అటుగా వెళుతూ...

"కలిసి షాపింగ్ చేద్దామా అనో... షాప్ చూద్దామా అనో...అడిగి చావు!..." అని గుస గుసగా చందుకు చెప్పింది.

"సరే!" అన్నాడు చందు.

"ఏంటి సరే?"అంది ఇందు.

"అబ్బే ఏంలేదు! మీకు అభ్యంతరం లేక పోతే... మీతో పాటు నేను కూడా ఈ బట్టల షాపులో తిరగొచ్చా?" అడిగాడు చందు.

"నాతో పాటా? ఎందుకు?" అంది ఇందు లోలోపల నవ్వుకుంటూ.

'ఎందుకు అంటే... ఏం చెప్పాలి దేవుడా!' అని మనసులో అనుకుని... "జస్ట్... ఊరికే! అంటే... ఊరికే కాదన్నమాట! అమెరికాలో ఉండే తెలుగు అమ్మాయిలు ఎలాంటి బట్టలు ఇష్టపడతారో తెలుసుకోవచ్చు కదా అని!" అన్నాడు.

"ఎందుకు? ఎవరైనా గర్ల్ ఫ్రెండ్‌కు బట్టలు గిఫ్ట్ ఇవ్వాలా?" అంది.

"అబ్బే! నాకు గర్ల్‌ఫ్రెండ్ ఎవరూ లేరండీ!" అన్నాడు.

ఈలోపు బుర్ఖాలో ఉన్న రచన... అటుగా



వచ్చి ఏవో బట్టలు చూస్తున్నట్లు చూస్తు–

"నీ మొఖం!నోరు మూసుకొని... నేను చెప్పి నట్లు చెయ్యి. అవును, గర్ల్ ఫ్రెండ్ కోసమే అని చెప్పు..." అంది గుసగుసగా.

"అవును...అవును...సరే...సరే..." అన్నాడు చందు.

"మళ్ళీ ఏంటి అవును, సరే..?" అంది ఇందు.

"గర్ల్ ఫ్రెండ్ కోసమే అండీ!"అన్నాడు.

"ఇంతకు ముందే గర్ల్‌ఫ్రెండ్ ఎవరూ లేద న్నారుగా?" అంది ఇందు.

"ఇంతకు ముందు గుర్తురాలేదన్నమాట! ఇప్పుడే, జస్ట్ ఇప్పుడే గుర్తొచ్చిందన్నమాట!" అన్నాడు.

"ఇప్పుడు గుర్తు రావడం ఏంటి?"

"ఏమండీ... మీకంటే మీ నాన్నే బెటర్... తక్కువ ప్రశ్నలు అడుగుతారు. మీరు ఎక్కువగా ప్రశ్నలు వేస్తే... నాకు కొంచం కంగారుగా ఉంటుంది. షాప్ చూద్దామా? ఐ మీన్... షాప్‌లో బట్టలు చూద్దామా?" అన్నాడు.

ఇందు నవ్వుతూ "సరే పదండి!" అంది.

ఇద్దరు షాపులో కాసేపు తిరిగారు.

"ఇంతకూ... మీ గర్ల్ ఫ్రెండ్ ఎలా ఉంటుందో చెప్పనేలేదు... ఎలాంటి బట్టలు వేస్తుంది?" అడిగింది.

"చీలికల జీన్స్, శరీరాన్ని ఎక్స్‌పోజ్ చేసే దిక్కుమాలిన బట్టలు కాకుండా... హుందాగా ఉండే బట్టలు వేస్తుందని నా ఉద్దేశ్యం!" అన్నాడు.

"ఓహో... సరే ఇది చూడండి." అని ఇందు, తనకు ఏ మాత్రం సూటవ్వని ఓ కలర్ లాంగ్ స్కర్ట్ తీసి చూపించింది.


"ఇది ఎలా ఉంటుంది?" అడిగింది.

"దరిద్రంగా ఉంది!" అని చెప్పు... గొణిగింది, చందు వెనకే కస్టమర్‌లా నటిస్తున్న రచన.

"అబ్బే అసలు బాగోదండీ!..." అన్నాడు.

"మిరప పండు రంగు, నిమ్మపండు రంగు స్కర్టులు బెటర్ అని చెప్పు!" హింట్ ఇచ్చింది రచన.

"రెడ్ కలర్, లెమన్ యెల్లో కలర్




అయితే బెటర్ అండీ..." అన్నాడు.

'ఓహో! నాకు సరిగ్గా నప్పే రంగులు భలే చెబుతున్నాడే..." అనుకుంది ఇందు.

రెడ్ కలర్ లాంగ్ స్కర్ట్ తీసి చూపించింది.

"బాగుందండీ..." అన్నాడు.

"అమ్మో...రేట్ చూసుకోలేదు. ఇది మరీ ఖరీదెక్కువండీ! 200 డాలర్లు!" అంది.

సమర్పించు
కార్టూన్




"ఫరవాలేదండీ!" అన్నాడు.

దాని మీదకు ఓ వైట్ కలర్ టాప్ సెలక్ట్ చేసారు.

బిల్లు చెల్లించి బయటకు వచ్చారు.

"డిన్నర్ టైం అయ్యింది... టేస్టీ బిర్యానీ రెస్టారెంట్ కు వెళ్ళి డిన్నర్ చేద్దామా?" అని అడిగింది.

"తప్పకుండా!" అన్నాడు.

ఇద్దరు, రెస్టారెంట్‌కు వెళ్ళారు.

ఓనర్ అంజిరెడ్డి ఆమెను చూసి... పలకరింపుగా నవ్వి –

"పెళ్ళిచూపులా అమ్మా?" అన్నాడు ఆమెకు మాత్రం వినిపించేలా.

"అవును...కాదు!" అంది.

ఇందు, చందు వెళ్ళి ఓ టేబుల్ దగ్గర కూర్చున్నారు.

వారి వెనక ఉన్న టేబుల్ దగ్గర, రామం, రచన కూర్చుకున్నారు.

"ఏ సూప్ ఆర్డరిద్దాం?..." అడిగాడు చందు.

"మీ ఇష్టం!" అంది ఇందు.

'అబ్బా!... ఈ మీ ఇష్టంతో పెద్ద సమస్యే!' మనసులో అనుకుంటూ...

"మష్రూం సూప్... వన్ బై టూ?" అన్నాడు.

"తప్పకుండా!" అంది.


"సూప్ నా ఛాయిస్ చెప్పాను కాబట్టి అప్పిటైజర్స్ మీ ఛాయిస్!" అన్నాడు


# కా.కా.క.క.

**(కాకతాళీయ కార్టూన్ల కథా కమామీషు)**



ఒకే కార్టూన్ని పదిమంది కార్టూనిస్టులు కొద్ది మార్పులతో గీయడం జరుగుతుంది. చాలామంది అది 'కాపీ' కార్టూను కదా అనుకుంటారు. అలా అనుకోవడానికి వీలు లేదు. ఎందుకంటే ఒకే ఐడియా ఇద్దరు ముగ్గురు కార్టూనిస్టులకు రావడం సహజమే! అది 'కాకతాళీయం' మాత్రమే! **కాకతాళీయంగా గీసిన కార్టూన్లకు ఉదాహరణ ఈ శీర్షిక!** ఎవరు ముందు గీసారు? ఎవరు వెనుక గీసారు? అని కాకుండా ఇద్దరు కార్టూనిస్టులు ఒకే ఐడియాని ఎలా ప్రజెంట్ చేశారో తెలియ జేయడమే ఈ శీర్షిక ఉద్దేశం!




మెనూ కార్డ్ ఆమెకు ఇస్తూ.

ఆమె నవ్వి– "పన్నీర్ టిక్కా?" అంది.

"ష్యూర్!" అన్నాడు.

వెయిటర్, ఆర్డర్ తీసుకొని వెళ్ళిపోయాడు.

అప్పటిదాకా ఇందును వెంబడిస్తున్న సుబ్బు, నల్లకళ్లద్దాలు, హ్యాట్, పెట్టుడు మీసాలతో లోపలికి వచ్చి... ఇందు, చందుల పక్క టేబుల్ దగ్గర కూర్చున్నాడు.

ఫ్లాష్‌బ్యాక్‌లోని 56వజ్రాల నగతో సంబంధం ఉన్న మూడు కుటుంబాలకు చెందిన ఇందు, చందు, సుబ్బు ఈ సమయంలో ఒకే రెస్టారెంట్‌లో కూర్చోవడం యాదృచ్ఛికమో కాదో తెలియదు గానీ, ఆ నగకు ఇందు చందుల పెళ్ళికి లింక్ ఎలా పడుతుందో తెలుసుకోవడానికి కాలం వేగంగా పరుగెత్తుతోంది.


"మీకేం కావాలి సర్?" అడిగాడు వెయిటర్.

"ఒక టీ తీసుకురా!" అన్నాడు సుబ్బు.

"ఏంటీ?"

"టీ!"

"టీ పోటీ పడి తాగుతూ, రెస్టారెంట్‌లో సొల్లు కబుర్లు వేస్తూ, టేబుల్స్ ను ఆక్రమించుకుంటున్నారని టీ కాయడం మానేసాం! టీ తప్ప ఏమైనా అడగండి!" అన్నాడు వెయిటర్.




"సరే...తినడానికి ఏదో ఒకటి తీసుకురా.."

"అదే... ఏం తీసుకురావాలి?"

"అబ్బబ! ఏదో ఒకటి తేవయ్యా... పో!..." అన్నాడు సుబ్బు, చెవులు రిక్కించి ఇందు, చందు మాటలు వినడానికి ప్రయత్నిస్తూ.

వెయిటర్ అక్కడి నుండి వెళ్ళిపోయాడు.

"స్టార్ట్ చేద్దామా?" అంది ఇందు.

చందు కంగారుగా..."ఏంటి?" అన్నాడు.

"అదే... ఏదైనా మాట్లాడడం!" అంది.

"అంటే...ఒకరి అభిప్రాయాలు, అభిరుచులు లాంటివి తెలుసుకోవడమా?" అన్నాడు.

"అవును!" అంది ఇందు.

"సరే... నీకు ఏ హీరో అంటే ఇష్టం... ఏ రంగంటే ఇష్టం... ఏ తిండంటే ఇష్టం... ఏ ఐటం డాన్స్ అంటే ఇష్టం... ఇలాంటి చెత్త ప్రశ్నలు కాకుండా కాస్త మెచ్యూర్డ్‌గా ఆలోచిద్దామా?" అన్నాడు.

ఆమె అతని వంక సూటిగా చూసి– "నేను అలాంటి ఇమ్మెచ్యూర్డ్ ప్రశ్నలు అడుగుతానని మీరెందుకనుకున్నారు?" అంది.

"వా...వ్! అడగరా?...ఐతే కానివ్వండి!" అన్నాడు.

"మీకు ఏ పండంటే ఇష్టం?" అంది.

ఒక్కసారిగా గతుక్కుమన్నాడు. **(సశేషం)**

# పదానందం -5



కూర్పు: పోపూరి విశ్వనాథ్, 9133197111

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | | 3 | | 4 | | 5 |
| | | | 6 | | | | |
| 7 | | 8 | | | 9 | 10 | |
| | | 11 | | 12 | | | |
| 13 | 14 | | | 15 | | | |
| | | | 16 | | | | |
| 17 | | | | 18 | | | |
| | | | 19 | | | | |

**ఆధారాలు:**

**అడ్డం:**

1. పిల్లలకిష్టమైన పండుగ (4)
4. రాయలసీమలోని ప్రముఖ నగరం (3)
6. మన క్రింది లోకం (3)
7. చిన్న దండాలతో ఆడే బృందపు ఆట (3)
9. కడియం లాంటిదే (3)
11. అంగీకారం (3)
13. తిరగబడ్డ తొందర (3)
15. అర్థం, అవగతం చేసుకోవడం సవ్యంగా లేదు (4)
16. అపకారం (2)
17. గుర్తు (3)
18. మారేడుఆకు (4)
19. చెలిమి (2)

**నిలువు:**

2. 25 పైసలబిళ్ళ (3)
3. కలానికి అతిముఖ్యమైనది పైకొచ్చింది (2)
4. మచ్చ, చెడ్డపేరు (3)
5. పల్లె కాదు... (3)
7. కొలను (3)
8. పటాపంచలైన అడ్డు, ఇబ్బంది... (3)
10. చిట్టచివరి (6)
12. ఆరోగ్యం కోసం ఈ బియ్యాన్ని ఇప్పుడు చాలామంది వండుకు తింటున్నారు (5)
14. భయంతో గట్టిగా అరిచే అరుపు (4)

సమాధానం వచ్చే సంచికలో...

## గత సంచిక సమాధానం

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | చం1 | ద | మా | మ | | ధ2 | | |
| | | ఈ3 | గం | ట | | | | క4 | ర్మ | జ5 | న్మ |
| | | | | బ్యా | | ఆ6 | ఖ | రి | | ధ్యా | |
| | | ప7 | రా | యి | సి | రా | | కో | | ల | |
| | | డ | | | | ధ | | రి | | | |
| | | మ | | | | న | | వ | | | |
| రే8 | ప | టి | | న్9 | | | | చి10 | రం | జీ | వి11 |
| లం | | సం | | హ | | వి12 | | | | | చి |
| గి | | ధ్యా | | మో | | హే | | వ13 | ర్ణ | చి14 | త్రం |
| | | రా15 | జేం | ద్ర | ప్ర | సా | ద్ | | | ద్వి | |
| | | గం | | చం | | ర | | | | లా | |
| | | | | | | | | | | సం | |


## నవ్వు 'కొనే'ందుకు మంచి అవకాశం!

మన కార్టూనిస్టుల కార్టూన్ పుస్తకాలు, మన రచయితల హాస్య కథల పుస్తకాలు ఒకే చోట దొరికే సువర్ణావకాశం!

**డిశంబర్ 28, 2023 నుండి జనవరి 7, 2024 వరకు జరిగే విజయవాడ పుస్తకం మహోత్సవంలో**

పూర్తిగా కార్టూన్లు, హాస్య కథల పుస్తకాలతోనే హాస్యానందం **'హాస్యానందాలు'** పేరిట ఒక స్టాల్ నిర్వహిస్తోంది.

ఎక్కడ? – గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజీ గ్రౌండ్స్, రమేష్ హాస్పిటల్స్ ఎదురుగా, విజయవాడ.

వివరాల కోసం ఈ నెంబర్లకు సంప్రదించండి-

98496 30637, 98489 92433, 8985226622


Owned & Published by : Ramu Panda from D.No.8-215/4, Yerrabalem, Guntur Dist.
Printed at: Rainbow Print Pack, Hyderabad. Edited by.Ramu.P



రండి! దర్శించండి!! తరించండి!!!

# శ్రీ అష్టాదశ శక్తిపీఠ సహిత శ్రీరామలింగేశ్వర స్వామి దేవస్థానం

కీ॥శే॥ శ్రీ గట్టు రాం రాజేశం గుప్తగారి సత్సంకల్పముతో...

గౌ॥ శ్రీమాన్ కె.వి.రమణాచారి IAS, Retd గారి పర్యవేక్షణలో...

## ఆనంద నిలయం ఆవరణలో
## గ్రా॥ కొండపాక. జి॥ సిద్ధిపేట

అమ్మవారి అనంతరూపాలలో అష్టాదశ శక్తి స్వరూపాలు అత్యంత శక్తివంతమైన రూపాలు. ఒక్కో రూపం ఒక్కోరకంగా ప్రభావవంతమైనది. అమ్మవారి ఆవిర్భావంతో, మన భారతావని పవిత్ర పుణ్యక్షేత్రంగా విరాజిల్లుచున్నది. అంతటి గొప్ప మహిమాన్విత శక్తిపీఠ క్షేత్రంగా భారతదేశంలో, మన తెలంగాణ రాష్ట్రంలో సిద్ధిపేట జిల్లాలోని కొండపాక గ్రామంలో ఆగమశాస్త్ర విధానంలో వాస్తురీత్యా చక్కని శిల్పసంపదతో నాణ్యత గల నిర్మాణముతో శ్రీశ్రీశ్రీ పుష్పగిరి పీఠాధీశ్వరుల.... ఆశీరనుగ్రహ నిర్వహణలో త్యాగధనుల విరాళములతో ఒక అద్భుతమైన అష్టాదశ శక్తి క్షేత్రంగా శాస్త్రీయ విధానంగా అతి త్వరలో వైభవోపేతంగా ప్రతిష్ఠింపబడుతున్నదని తెలుపుటకు సంతోషిస్తున్నాం. ఇంకా నిర్మాణంగా నున్న, రాజగోపురం, ధ్యాన మండపం, యజ్ఞశాల, వంటశాల, అర్చకుల గృహసముదాయం, భక్తులకు నివాస వసతి గృహసముదాయం అనేక హంగులతో సొబగులతో నిర్మించుటకు సంకల్పించినాం. ఇంతటి గొప్ప విశిష్ఠత గల వైభవోపేతమైన ఈ శాస్త్రీయ అష్టాదశ శక్తిపీఠ రామలింగేశ్వర స్వామి క్షేత్రానికి భక్తులు, దాతలు యథామతిగా యథారీతిన తమ తమ శక్త్యానుసారంగా తను, మన, ధన, సేవా సహకారాలందించి ఈ పవిత్ర పుణ్యకార్యక్రమంలో యథోచితంగా పాల్గొనగలరని సకల భక్తజనావళిని సాదరపూర్వకంగా ఆశిస్తూ ఆహ్వానిస్తున్నాం.

**ఆలయ ట్రస్టు సభ్యులుగా చేరడానికి రూ.3,00,000 విరాళం అందించి శ్రీ స్వామివారి కృపకు పాత్రులు కండి!**

ట్రస్ట్‌కు ఇచ్చే విరాళాలకు ఇన్‌కంటాక్స్ 80-జి సెక్షన్ ప్రకారం ఆదాయపు పన్ను మినహాయింపు ఉంది.

**Provisional Approval Number AAHTA 8091JF20206**


Ashtadasha Shakthi Peetha Sahitha Ramalingeswara Swamy Charitable Trust,
A/C.No-39153802660, IFSC-SBIN005881, Branch: SBI, ADB, Siddipet

వివరాలకు సంప్రదించండి:

శ్రీ అయిత నాగరాజు-9583599999, శ్రీ పెద్ది వైకుంఠం-9440003943, శ్రీ గట్టు రవీందర్-9848504656

Hasyanandam December-2023. RNI No. APTEL 08387/01/1/2003-TC

చవకబారు వస్తువులు విలువైనవి కావు...
విలువైన వస్తువులు చవకగా ఉండవు!!



jaquar

**Sambamurty Enterprises**
12-10-04, Convent Street,
Vijayawada-520 001.
fone: 0866-2563824, 9676444548